



RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in





ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :172 ఆదివారం , అక్టోబర్ 12, 2025, పేజీలు -20 వెల :5/-





## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పై స్పష్టత ఇవ్వండి

తెలంగాణపత్రికప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా, తదుపరి చర్యలు, రిజర్వేషన్ల అంశంపై వివరణను ఆ లేఖలో కోరింది .ఇటీవలి కోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్ కోరింది.తదనుగుణంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని వెల్లడించింది. -మిగతా2లో

# తెలంగాణ రాష్ట్రంలో మరో సర్వే

## తెలంగాణ రైజింగ్ విజన్-2047 పేరిట ప్రారంభం

## కేవలం విధాన పత్రం కాదు.. ఉమ్మడి స్వప్నం

### 2047లో తెలంగాణ ఎలా ఉండాలని ఊహించుకుంటున్నారు?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరో సర్వేకు శ్రీకారం చుట్టింది. 2047 నాటికి భారతదేశం స్వాతంత్ర్యం సాధించి వందేండ్లు పూర్తి కానున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో చేపట్టే ఈ సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని,అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేశారు.ఈ సర్వేలో తెలంగాణ అభివృద్ధి కోణం ఎలా ఉండాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైంది.ఈ సందర్భంగా మొత్తం 8 అంశాలపై ఈ సర్వే నిర్వహిస్తోంది.ఈనెల 10 నుంచి ప్రారంభమైన ఈ సర్వే 25వ తేదీ వరకు కొనసాగ -మిగతా2లో




## ఐపీఎస్ ఆత్మహత్య.. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై.పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కుల ఉన్మాదానికి ఈ ఐపీఎస్ అధికారి బలవన్మరణం ఒక-2లో

## ఐ హబ్, టీస్క్వేర్‌పై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు ►2



# ఆర్చరీ ప్రీమియర్ లీగ్



## ప్రధాని మోదీని కలిసిన రామ్‌చరణ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఆర్చరీ ప్రీమియర్ లీగ్ ఆదివారంతో ముగుస్తుంది. ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రొఫెషనల్ ఆర్చరీ లీగ్‌గా ఏపీఎల్‌కు పేరుంది. రేపే ఏపీఎల్ గ్రాండ్ ఫినాలే. ఈ నేపథ్యంలో రామ్ చరణ్, తన సతీమణి ఉపాసనతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. రామ్ చరణ్ వెంట ఉపాసన తండ్రి అనీల్ కామినేని కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని రామ్ చరణ్ బహూకరించారు.ఈ సమావేశం విశేషాలను రామ్ చరణ్ నెట్టింట పంచుకున్నారు. ఆర్చరీ ప్రీమియర్ లీగ్ విజయవంతంగా సాగుతున్న నేపథ్యంలో ప్రధానిని కలిసినట్టు తెలిపారు. ప్రధానికి క్రీడలపై ఉన్న ఆసక్తి, ఆయన మార్గదర్శకత్వం తమకు ఎంతో -మిగతా2లో




## డీజీపీకి రాజాసింగ్ లేఖ.. కేసులు ఎలా పెడతారని ప్రశ్న?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో తన మీద పోలీసులు నమోదు చేసిన కేసుల వివరాలను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బయటపెట్టారు. అక్రమ కేసులను నమోదు చేయడానికి గల కారణం ఏంటో చెప్పాలని రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు.మధ్య ప్రదేశ్‌లో జరిగిన ఓ హిందూ సభలో తాను మాట్లాడిన మాటలను పోలీసులువక్రీకరించి కేసు నమోదు చేసారని ఫిర్యాదు చేశారు. హైరాదాబాద్ సిటీకి సంబంధం-మిగతా2లో

## కేటీఆర్ టెలికాన్ఫరెన్స్.. జూబ్లీహిల్స్ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టిసారించింది. ఇందులో భాగంగా శనివారం ఉప ఎన్నిక ఇంఛార్జ్‌లతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఇంచార్జ్‌లకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు -మిగతా2లో



## బనకచర్ల వివాదం.. రేవంత్‌కు హరీష్ సూటి ప్రశ్న

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

బనకచర్లపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ లేఖపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ చెప్పినవన్నీ నిజమవుతున్నాయన్నారు. కమీషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి బనకచర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి -మిగతా2లో




## తెలంగాణ బంద్..

### కిషన్ రెడ్డిని కలిసిన ఆర్.కృష్ణయ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. ఇందుకు నిరసనగా బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఈనెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. అందులో భాగంగా తెలంగాణ బంద్‌కు బీజేపీ మద్దతు కోరారు ఎంపీ. ఇదే విషయంపై శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. లోకల్ -2




# అబద్ధాలు ప్రచారం చేస్తూ.. ఆరోపణలు చేయడం సరికాదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్ధాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. శనివారం హనుమకొండలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హెూదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి -మిగతా2లో




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

## హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీల్ చేసేందుకు సిద్ధం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు -2

## ఐదు రోజులుగా తప్పిపోయిన సైనికుల మృతదేహాలు లభ్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి:



జమ్మూకశ్మీర్ లోని అనంత్‌నాగ్ జిల్లాలో చేపట్టిన సెర్చ్ ఆపరేషన్‌లో ఐదు రోజుల క్రితం తప్పిపోయిన ఇద్దరు సైనికుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో వీరికోసం సైన్యం జరుపుతున్న గాలింపు చర్యలు ముగిసాయి. దక్షిణ కశ్మీర్‌లోన కోకెర్నాగ్ ఎగువ ప్రాంతంలో ఈ వారం ప్రారంభంలో చేపట్టిన ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ సందర్భంగా ఈ ఇద్దరు పారాట్రూపర్లు అదృశ్యమయ్యారు.విపరీతంగా -2లో

## భాగ్యనగరంలో బయటపడ్డ మరో భారీ స్కాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భాగ్యనగరంలో మరో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించి మోసానికి పాల్పడ్డాడు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి . అధికారులకి అనుమానం వచ్చి కూపీలాగితే ఆయన డొంక కదిలింది. ఈ మేరకు డీసీ శ్రీనివాస్ రెడ్డిపై చర్యలకు సిద్ధమయ్యారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ . విజిలెన్స్ విచారణ చేయించి రిపోర్ట్ తెప్పించుకున్నారు కమిషనర్. డీసీ శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించినట్లు విజిలెన్స్ రిపోర్ట్ తేల్చింది. కోర్టు వివాదాల్లో ఉన్న భూమికి సెల్ఫ్ అసెస్‌మెంట్ ద్వారా 10 పెద్ద బిల్డింగ్స్ ఉన్నట్లు -మిగతా2లో



## జూబ్లీహిల్స్ ఎన్నికలపై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమాలోచనలు



**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో షేక్ పేట్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ల సమావేశం జరిగింది.. 2

## ఐ హబ్, టీస్క్వేర్‌పై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

-మొదటిపేజీ **తరువాయి:** నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వండి..

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు అభ్యంతరం తెలపలేదని కూడా ఈసీ తన లేఖలో వెల్లడించింది. ఇలా ఉండగా ఈ అంశానికి సంబంధించి కాసేపట్లో ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆధారపడి ఉండే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పష్టత లేకపోవడం వల్ల ఎన్నికల ప్రక్రియను వాయిదా వేయాల్సిన అవసరం ఉందో లేదో, లేదా తదుపరి చర్యలు ఏమిటో ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. దీని ప్రకారం తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది.

## డీజీపీకి రాజాసింగ్ లేఖ.. కేసులు ఎలా పెడతారని ప్రశ్న?

-మొదటిపేజీ **తరువాయి:** హైరాదాబాద్ సిటీకి సంబంధం లేకుండా కేసు ఎలా పెడతారని లేఖలో ప్రశ్నించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. రాజాసింగ్ ఫిర్యాదుపై రాష్ట్ర పోలీసులు తీసుకునే యాక్షన్‌పై ఉత్కంఠ నెలకొంది. రాజాసింగ్‌పై నమోదైన పోలీస్ స్టేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్, కాలా పత్తర్, నాంపల్లి, శాలిబండ, సంతోష్ నగర్, భవానీ నగర్, కామాటిపుర, హబీబ్ నగర్, అంబర్‌పేట్, బోరబొండ, హుస్సేనీ ఆలం, మాదన్నపేట, గోల్కొండ, ఫలక్‌నుమా, అత్తాపూర్, కుల్సుంపుర, పహాడీ షరీఫ్, నాంపల్లి, గుడి మల్కాపూర్, బేగంపేట, తలాబ్ కట్ట, బేగం బజార్, చంద్రాయణగుట్ట, మదనపేట పోలీస్ స్టేషన్ 2వ ఫిర్యాదు, బస్వకళ్యాణ్ కర్ణాటక పోలీస్ స్టేషన్, మలక్‌పేట, తాండూర్, బీదర్ కర్ణాటక, ముషీరాబాద్, బంజారాహిల్స్, బహదూర్‌పుర.. ఇలా మొత్తం 31 పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ బంద్..

-మొదటిపేజీ **తరువాయి:** లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం, ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ.. ఈనెల 14న రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తామని తెలిపారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహించనున్నట్లు చెప్పారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్దఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

## భాగ్యనగరంలో బయటపడ్డ మరో భారీ స్కాం..

-మొదటిపేజీ **తరువాయి:** ద్వారా 10 పెద్ద బిల్డింగ్స్ ఉన్నట్లు ఇంటి నంబర్స్ కేటాయించారు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. అల్వాల్‌లోని 573, 574 సర్వే నంబర్స్‌లో ఖాళీ స్థలానికి ఇంటి నంబర్స్ కేటాయించి ప్రాపర్టీ ట్యాక్స్ నంబర్స్‌ని కేటాయించారు అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి. ఇంటి నెంబర్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్కెచ్ వేశారు. ఫేక్ ఇంటి నెంబర్లతో కేటాయించిన ప్రాపర్టీ ట్యాక్స్ నంబర్స్‌ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రద్దు చేశారు . ఈ క్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డిపై జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, స్టేట్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విచారణలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ వ్యవహారం బయటపడింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ **తరువాయి:** సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీల్ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్ ను నియమించేది ఎవరు? అని ప్రశ్నించారు మహేశ్ గౌడ్. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సిందంతా చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు. రాయలసీమను రతనాల సీమ చేస్తా అన్నది కేసీఆర్ కాదా? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు మహేశ్ గౌడ్. అధికారంలోకి వచ్చాకా కాంగ్రెస్ అడ్డుకునేందుకు ఫిర్యాదు చేసిందని చెప్పుకొచ్చారు. తెలంగాణకు దక్కాల్సిన ఒక్క నీటి చుక్కను వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మంత్రుల మధ్య విభేదాలు అన్ని సర్దుబాటు చేసుకుంటామని వివరించారు. ఆర్ఓబీ నిర్మాణాల కోసం కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందని.. కేంద్రం నిధులు రాకపోవటం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పుకొచ్చారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలపై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమాలోచనలు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో షేక్ పేట్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ల సమావేశం జరిగింది.. ఈ సంధర్భంగా ఉప ఎన్నికల్లో ప్రచార సరళి మరియు పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన విషయాలపై కులాంకషంగా చర్చించారు.. ఈ సమావేశంలో డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జాజాల సురేందర్, ఇబ్రహీం, కార్తీక్ రెడ్డి, జైసింహ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్రంలో మరో సర్వే....!

-మొదటిపేజీ **తరువాయి:** ఈనెల 10 నుంచి ప్రారంభమైన ఈ సర్వే 25వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సర్వేలో తెలంగాణ ప్రజల అభిప్రాయాలను ఆన్లైన్ ద్వారా సేకరిస్తారు.తెలంగాణలోని ప్రతి పౌరుని జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే ఎజెండాగా ఈ రైజింగ్ కాన్సెప్ట్ ముందుకు తీసుకెళ్లనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.రాష్ట్రంలోని ప్రతి గ్రామం,జిల్లా,పట్టణం, నగరాల్లోని ప్రజల స్వరం, కలలు,ఆలోచనల ఆసరాగా భవిష్యత్ తెలంగాణ కోసం ఈ సర్వే ఉపకరిస్తోంది అని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే 15 రోజులపాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి అభిప్రాయ సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సర్వేలో భాగంగా 8 ప్రశ్నలను రూపొందించింది. ప్రతి ప్రశ్నకు కొన్ని సమాధానాలిచ్చి వాటిలో ఎలా వెళితే బాగుంటుందో సూచించాలని కోరింది. https://www.telangana.gov. in/ telanganarising/ అనే వెబ్సైట్లో ఈ సర్వేను పొందుపరిచింది. సర్వేలో పేర్కొన్న అంశాలివే..! త్రీ ట్రిలియన్ ఎకానమీ 2047 నాటికి త్రీ ట్రిలియన్ ఎకనామీ సాధించడంలో భాగంగా ఉద్యోగాలకు అవసరమైన రంగాల్లో కోర్సులు, స్టార్టప్లకు ప్రోత్సాహం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక వాతావరణం కల్పనలో భాగంగా విధానాల్లో సంస్కరణల అమలు, యువత నాయకత్వంలో వ్యాపారాలు. మీ ఆలోచన మేరకు ఈ విజన్ వీలున్నంత సమీపంలో మంచి పాఠశాలలు, ఆస్పత్రుల ఏర్పాటు, మీమీ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార అవకాశాల కల్పన, మహిళల రక్షణ, మరిన్ని అవకాశాల కల్పన, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆధునిక సేవలు. అభివృద్ధి రంగాలు ఐటీ సైబర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్ - అగ్రిటెక్ - కోల్డ్ స్టోరేజి, ఫార్మా - బయోటెక్ - ఆరోగ్య ఆవిష్కరణలు,ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ల తయారీ,పర్యాటకం-సాంస్కృతిక-సినీ-సృజనాత్మకత, డ్రోన్స్-అంతరిక్ష శాస్త్రం - రక్షణ. మెరుగైన జీవితం అందరికీ స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత, మెరుగైన పారిశుధ్యం, చివరి మైలు వరకు బస్సు, రైలు మార్గాల అనుసంధానం, రక్షిత, సరసమైన గృహ సదుపాయం. ఆరోగ్యం, శ్రేయస్సు ప్రతి మండలానికి ఆస్పత్రి, మొబైల్ ఆరోగ్య వాహనం ఏర్పాటు, తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు, మందులు, టెలీమెడిసిన్ లభ్యత, పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, వ్యాధి నియంత్రణ, సరసమైన ధరలకు మానసిక ఆరోగ్య కౌన్సెలర్ల లభ్యత, ఆరోగ్య బీమా. విద్య, నైపుణ్యాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, వాతావరణ, పారిశ్రామిక రంగాలపై బోధన, ఆధునిక శిక్షణ పరికరాలు, సుశిక్షుతులైన ఉపాధ్యాయులు, కళాశాలలు, ఐటీఐలలో నైపుణ్య ఆధారిత కోర్సులు, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు సానుకూలత కల్పించడం, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి.

పాలన-పౌర సేవలు

అన్ని రకాల ప్రభుత్వ సేవలకు ఒకటే పోర్టల్. ప్రజలకు అందుబాటులో ప్రతి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమాచారం, తగినన్ని నిధులు, అధికారాలతో స్థానిక సంస్థల బలోపేతం.

2047లో తెలంగాణ ఎలా ఉండాలని ఊహించుకుంటున్నారు?

పైన పేర్కొన్న ఏడు అంశాలపై ప్రజల నుంచి అప్షన్లను కోరిన ప్రభుత్వం 8వ అంశానికి సంబంధించి తెలంగాణ ఎలా ఉండాలని ఊహించుకుంటున్నారో తమ ఆలోచనను అక్షర లేదా స్వర రూపంలో ఇవ్వాలని ఈ సర్వేలోకోరింది.

కేవలం విధాన పత్రం కాదు.. ఉమ్మడి స్వప్నం

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అనేది కేవలం విధాన పత్రం కాదని, ఇది తెలంగాణ ప్రజలందరి ఉమ్మడి స్వప్నం కావాలని కోరింది. రాష్ట్ర భవిష్యత్ నిర్మాతలు ప్రజలే. ప్రజలందరూ కొంత సమయాన్ని వెచ్చించి ఈ చారిత్రక కసరత్తులో భాగస్వాములై మీ విలువైన అభిప్రాయాలను అందించాలని ప్రభుత్వం కోరింది.

# ఐపీఎస్ ఆత్మహత్య.. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ **తరువాయి:** ఈ ఐపీఎస్ అధికారి బలవన్మరణం ఒక ఉదాహరణ అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అణచివేతకు గురైన వర్గాల పట్ల చూపిస్తున్న ద్వేషం.. సమాజాన్ని విషపూరితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవమానకర సంఘటనల వల్ల రాజ్యాంగం, సమానత్వంతోపాటు న్యాయంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. అణగారిన వర్గాలపై ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఘటనపై దేశంతోపాటు ప్రజలంతా ఆలోచించాలన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్.. ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్

-మొదటిపేజీ **తరువాయి:** ప్రధానికి క్రీడలపై ఉన్న ఆసక్తి, ఆయన మార్గదర్శకత్వం తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని.. ఆర్చరీని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడంలో తోడ్పాటును అందిస్తోందని కామెంట్ చేశారు. ఈ లీగ్‌లో పాల్గొన్న క్రీడాకారులందరినీ రామ్ చరణ్ అభినందించారు. శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఉపకరిస్తాయని.. మరింత మంది ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సారథ్యంలో తొలిసారిగా దేశంలో ఈ ఫ్రాంచైజ్ ఆధారిత టోర్నీ జరుగుతోంది. ఇందులో ఆరు టీమ్స్ పాల్గొంటున్నాయి. ఒక్కో టీమ్‌లో నలుగురు పురుషులు, నలుగురు మహిళా క్రీడాకారులు ఉన్నారు. రీకర్వ్, కాంపౌండ్ స్పెషలిస్టులూ ఉంటారు. 36 మంది భారతీయ క్రీడాకారులతోపాటు, 12మంది అంతర్జాతీయ క్రీడాకారులూ ఈ టోర్నీలో పాలు పంచుకుంటున్నారు. రేపు జరుగనున్న సీజన్ ఫినాలేలో రాజ్‌పుతానా రాయల్స్, మైటీ మరాఠాస్ తలపడనున్నాయి. ఢిల్లీలోని యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ టోర్నీ జరుగుతోంది.

# కేటీఆర్ టెలికాన్ఫరెన్స్.. జూబ్లీహిల్స్ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ **తరువాయి:** మరోవైపు బై ఎలక్షన్ కోసం వార్ రూం ఏర్పాటు చేస్తోంది బీఆర్ఎస్. వార్ నుంచే ఉప ఎన్నిక కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఉప ఎన్నిక ప్రచారం, సభలు, ర్యాలీలకు బీఆర్ఎస్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది.దజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ర్యాలీలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ముందుకు వెళ్తోంది. కాగా.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ పార్టీ జెండా ఎగువేయాలనే లక్ష్యంతో ఉంది బీఆర్ఎస్. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును ప్రకటించింది ఆ పార్టీ. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద సవాల్ అనే చెప్పుకోవాలి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది బీఆర్ఎస్. కాగా.. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈనెల (అక్టోబర్) 13న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. అక్టోబర్ 21 నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. అలాగే ఈనెల 22న నామినేషన్ల పరిశీలన జరగనుంది.

# బనకచర్ల వివాదం.. రేవంత్‌కు హరీష్ సూటి ప్రశ్న

-మొదటిపేజీ **తరువాయి:** బనకచర్లపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ లేఖపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ చెప్పినవన్నీ నిజమవుతున్నాయన్నారు. కమీషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి బనకచర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. సీడబ్ల్యూసీ అనుమతులు లేకుండా.. డీపీఆర్ ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. దేశంలోని ఒక్కో రాష్ట్రానికి ఒక్కో నీతి ఉంటుందా అని నిలదీశారు. అత్యంత ముఖ్యమైన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు వెళ్ళొద్దని చెప్పినా.. సీఎం రేవంత్ వెళ్ళటం వెనుక ఆంతర్యమేంటి అని నిలదీశారు. కేంద్రమంత్రి రాసిన లేఖ అబద్ధమా? కర్ణాటక, మహారాష్ట్ర లేఖలు అబద్ధమా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నల్లమల పులినా? నల్లమల పిల్లినా ? అంటూ ఎద్దేవా చేశారు. ఖర్గే కోసం కర్ణాటక పోయిన రేవంత్.. ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు మాట్లాడలేదని మరో ప్రశ్న సంధించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడాలంటే బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలన్నారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణ హక్కులను కాపాడుతారని వెల్లడించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తేనే.. తెలంగాణకు ప్రయోజనాలు కాపాడుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాణం ఏపీ ఎంపీల చేతులో ఉందన్నారు. బీఆర్ఎస్‌కు ఎంపీలు ఉండి ఉంటే తెలంగాణ హక్కులపై పార్లమెంట్‌లో కోట్లాడేవారని అన్నారు. ప్రాంతీయ పార్టీల ఎంపీలు ఉంటేనే రాష్ట్రాలకు న్యాయం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## అబద్ధాలు ప్రచారం చేస్తూ.. ఆరోపణలు చేయడం సరికాదు

-మొదటిపేజీ **తరువాయి:** ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు.తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవాలంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఐదు రోజులుగా తప్పిపోయిన సైనికుల మృతదేహాలు లభ్యం

-మొదటిపేజీ**తరువాయి:** విపరీతంగా మంచు కురుస్తుండటం, దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో లాన్స్ హవాల్దార్ పలాష్ ఘోష్, లాన్స్ నాయక్ సుజయ్ ఘోయ్‌ల జాడ గల్లంతైంది. వీరి కోసం గ్రౌండ్ ట్రూప్స్, లోకల్ సపోర్ట్ టీమ్‌లు పెద్ద ఎత్తున గాలింపు చేపట్టాయి. డ్రోన్లు, యూఏవీలు, హెలికాప్టర్లను సైతం రంగంలోకి దింపారు. ఎట్టకేలకు శుక్రవారం కోకెర్నాగ్‌లోని గడోలి ఫారెస్ట్ ఏరియాలో ఒక సైనికుడి మృతదేహం లభించగా, అదే ఫారెస్ట్ ఏరియాలో శనివారంనాడు మరో మృతదేహం లభించింది.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పారాట్రూపర్ల అంకితభావం, ధైర్యసాహసాలు అసామాన్యమని, వారి ధైర్యసాహసాలకు తమకు స్ఫూర్తిదాయమని శ్రీనగర్ చినార్ కార్ప్స్ ఒక ప్రకటనలో తెలిపింది. జవాన్ల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ, వారికి అండగా నిలుస్తామని అధికారులు ప్రకటించారు.

# బొల్లారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై అధికారులు ఈ రోజు కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన మూడు ప్రత్యేక బృందాలు, పోలీసుల సహకారంతో భారీ స్థాయిలో ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేశాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో నివాస లేదా వాణిజ్య భవనాలను నిర్మించే ప్రతి ఒక్కరూ ముందుగా మున్సిపాలిటీ నుండి బిల్డింగ్ పర్మిషన్ తీసుకోవాలి. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే అవి చట్టవిరుద్ధంగా పరిగణించబడతాయి. ఇటువంటి నిర్మాణాలను వెంటనే కూల్చివేయడమే కాకుండా, సంబంధితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం ప్రజలు బిల్డనౌ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఏవైనా సందేహాలు ఉంటే బొల్లారం మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

## పేద కుటుంబానికి ఆసరాగా సురక్ష సేవా సంఘం - ముత్తూట్ ఫైనాన్స్ సౌజన్యంతో ఆర్థిక సహాయం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక



రామచంద్రపురానికి చెందిన సురేష్ మరియు నక్షత్ర అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పరిస్థితి తెలుసుకున్న సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిక్కర గోపీ శంకర్ యాదవ్ గారు, ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ సిఎస్ఆర్ విభాగం సహకారంతో ముందుకొచ్చారు. ముత్తూట్ ఫైనాన్స్ సిఎస్ఆర్ మేనేజర్ శ్రీ లక్ష్మణ్ గారి సమన్వయంతో, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ సురేష్ గారికి 10,000, నక్షత్ర గారికి సర్జరీ కోసం 20,000 మొత్తాన్ని చెక్కుల రూపంలో మంజూరు చేసింది. ఈ చెక్కులను పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి గారు, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ సిఎస్ఆర్ ఫండ్స్ మేనేజర్ లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా సురక్ష సేవా సంఘం ఇన్చార్జ్ హారతి, టిఆర్ఎస్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పటాన్చెరు సోషల్ మీడియా కన్వీనర్ రవి కిరణ్ రెడ్డి, సర్కిల్ యూత్ నాయకులు నరసింహ, కృష్ణ, షకిల్, నరేష్ పాల్గొన్నారు.

# హైకోర్టులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి భారీ ఊరట

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక



పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2023 ఎన్నికల నామినేషన్ అఫిడవిట్లో తప్పుడు ఆదాయ వివరాలు సమర్పించడంతో పాటు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయన ప్రత్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన ఆస్తులు, ఆదాయ వివరాలు తప్పుగా చూపించి, ఎన్నికల సమయంలో అవినీతి కార్యకలాపాలకు పాల్పడి ఓటర్లను ప్రభావితం చేశారని ఆరోపణలతో కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి కె. శరత్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి క్లీన్ చిట్ ఇచ్చారు. సరైన ఆధారాలు లేనందున ఎన్నికల పిటిషన్ను కొట్టి వేస్తూ తీర్పు వెలువరించారు. మహిపాల్ రెడ్డి తరఫున న్యాయవాది నవీన్ కుమార్ వాదనలు వినిపించారు. వాస్తవాలను వక్రీకరించి, ఊహాత్మక ఆరోపణల ఆధారంగా ఉద్దేశ్యపూర్వకంగా పిటిషన్ దాఖలు చేశారని ఆయన న్యాయస్థాన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధుల చట్టం 1951 ప్రకారం ఈ పిటిషన్ చట్టబద్ధంగా నిలబడదని వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి కె. శరత్ పిటిషన్ను రద్దు చేస్తూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పూర్తి ఊరట కల్పించారు.

# ముగిసిన భుల్లాయి ఉత్సవాలు

వాంకిడి, అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక):





వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్, కేబీ నగర్, అంబేద్కర్ నగర్ లలో భుల్లాయి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. చిక్లి వాగు నుంచి మట్టి తీసుకువచ్చి మట్టితో భుల్లాయి మాతను శిల్పంలా అలంకరించి భక్తి శ్రద్ధలతో భూమాత పేరుతో పూజించారు. ఒక వారం రోజుల పాటు నైవేద్యాలు సమర్పించి, కోరికల కోసం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆఖరి రోజు రాత్రి 10 నుంచి ఉదయం 5 వరకు పాటలు, నృత్యాలతో జాగరణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సంప్రదాయాలను సంరక్షించుకుంటూ కొత్త తరం పిల్లలకు పరిచయం చేశారు.ఈ ఉత్సవం గ్రామీణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. ఉదయం 5 గంటలకు భుల్లాయి మాతను చిక్లి వాగులో నిమజ్జనం చేశారు. తరాలు మారినా సంప్రదాయాల విలువ మారలేదని, ఈ ఉత్సవం నిరూపించింది. గ్రామీణులు భక్తితో, ఆనందంతో ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ ఉత్సవానికి కాలనీ వాసులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు.

# జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

**-పార్టీ శ్రేణులకు బీఎస్పీ**

**-జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య పిలుపు**

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక)




రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ, జాతీయ పార్టీ హోదాలో బహుజన్ సమాజ్ పార్టీకి ఏనుగు గుర్తును కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపునిచ్చిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆయన వెంట బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య ఉన్నారు.

# శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన కమిటీని సన్మానించిన తుంగతుర్తి రవి

**-కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచన**

**-శ్రీకృష్ణ నగర్ నూతన అధ్యక్షుడిగా దేవేందర్ వేముల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11( తెలంగాణ పత్రిక )



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడుగా దేవేందర్ వేముల ఉపాధ్యక్షుడిగా జనార్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఆది చంద్రారెడ్డి జాయింట్ సెక్రటరీగా సురేష్ కోశాధికారిగా కే శ్రీపాల్ సలహాదారులుగా వెంకట్ రెడ్డి వినోద్ రాజేష్ ఎన్నికైన సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచిస్తూ కాలనీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తుంగతుర్తి రవి అన్నారు.

## బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ లోని ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ఉప్పల్ కార్పొరేటర్, మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఐ ఆర్ ఏ స్క్వేర్ స్పోర్ట్స్ హబ్ నిర్వహకులు మామిండ్ల రవి తేజ ముదిరాజ్ ఈగ అభినయ్ ముదిరాజ్,చింద్ర బోయిన ఆశిష్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో ఏర్పాటు చేశారు శనివారం బాక్స్ క్రికెట్ మైదాన ప్రారంభోత్సవానికి రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మామిళ్ళ శ్రీశైలం ముదిరాజ్ అరటికాయల వెంకటేష్ ముదిరాజ్ఈగ సంతోష్ ముదిరాజ్ బొమ్మల సుధాకర్ నాయవు వెంకటేష్ లింగంపల్లి రామకృష్ణ ఈగ అంజయ్య తుమ్మల దేవిరెడ్డి సల్ల ప్రభాకర్ అలుగుల అనీల్ కుమార్ బోడిగే మల్లేష్ బడుగుల ఉపేందర్, మోహన్ నాయక్, చింతకింది శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి చిన్న పాల్గొన్నారు.

## నేడు చౌటపల్లి శ్రీ వేణుగోపాలస్వామి రాజగోపురానికి ప్రత్యేక పూజలు

మఠంపల్లి, అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక):



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయము నందు రాజగోపురము నిర్మాణంలో ఉన్నది.ఇట్టి నిర్మాణంలో భాగంగా సింహద్వారమునకు దర్వాజా నిర్మించుటకు పూజారులు నేడు అనగా ఆదివారము ఉదయం 12 గంటలకు ముహూర్తము నిర్ణయించినారు. కావున ఇట్టి కార్యక్రమాలకు గ్రామములోని రాజ గోపురమునకు సహకరించిన గ్రామ పెద్దలు భక్తులు విరాళాలు ఇచ్చిన దాతలు అందరూ వీలు చూసుకుని దేవాలయమునకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు ప్రార్థన కాగలరని దేవాలయ చైర్మన్ సింగారపు సైదులు, ఇ. ఓ శంభిరెడ్డి, పాలక వర్గం సభ్యులు కోరారు.

## కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు మృతి కి సంతాపం



మఠంపల్లి, అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక )

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఉమ్మడి చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్యా చంద్రు నాయక్ అకాలంగా మృతి చెందడంతో విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్, మాజీ జడ్పిటిసి భూక్యా నీల మంజు నాయక్ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారివెంట సేవాలాల్ సేన నియోజకవర్గ అధ్యక్షులు భూక్యా తులసి రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఖాజాపూర్ వంతెన దెబ్బతిని ఏడాది గడుస్తుంది పట్టించుకోని అధికారులు

తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 11.



నిజామాబాద్ జిల్లా సాలూరు మండలం కా రాజాపూర్ గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో చిన్న వంతెన ఉంది ఈ వంతెన చెడిపోయింది ఎ ప్పుడు కూలిపోతుందో కూడా తెలియని పరిస్థితిలో ఉంది ప్రజలు వెళ్లి గ్రామానికి మధ్యలో ఉన్న ఈ వంతెన రిపేరు చేయించడం లేదు ఇది అధికారుల నిర్లక్ష్యం ఇప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ఎవరికీ తెలియదు అని గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు ఎందుకంటే ఇసుక ట్రాక్టర్లు ఎక్కువగా తిరుగుతాయి కాబట్టి ఎప్పుడు కూలిపోతుందో అన్న భయంతో ప్రజలు జీవిస్తున్నారు దీనిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని వంతెనదివంతెన రి పేరు చేయాలని అటు హెూమ్ శా అటు హు న్స మందర్న గ్రామాలకు వెళ్లే వాహనదారులు చాలా భయాందోళనకు గురవుతున్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 11

బీద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి పథకం అని అన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆస్పత్రి లో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు సిఎం సహాయనిది పథకం ఎంతో ఉపయోగపడుతుంది అని ఈ సందర్భంగా ఎంఎల్ఏ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువాల లక్ష్మణ్,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు, యూత్ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పల్స్ పోలియో

**- 0-5 సం. పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి**
**- మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన**

ఆత్మకూర్ : అక్టోబర్ 11, (తెలంగాణ పత్రిక)



పల్స్ పోలియో ఇమినైజేషన్ చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు మండలం వైద్యాధికారి డాక్టర్ స్పందన తెలియజేశారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 12 వ తేదీ ఆదివారం రోజున ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండిఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 19 బూత్ లను ఏర్పాటు చేశామని వైద్య సిబ్బంది ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలియో చుక్కలు పిల్లలకు వేస్తారని అన్నారు. మరే కారణం చేత పోలియో చుక్కలు వేయించ లేకపోతే 13 ,14 ,15వ తేదీల్లో ఇంటింటికి వచ్చి వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సూచించారు.

# కొండగట్టులో భక్తుడి మొక్కు ఆంజనేయస్వామిపై అపార విశ్వాసం

**-భక్తుడు 50 మీటర్ల దూరం మోకాళ్లపై నడిచి,అనంతరం గుడి చుట్టూ పొర్లు దండాలు**



కొడిమ్యాల అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక.

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఆవరణలో శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణం మొత్తం “జై శ్రీరామ్ - జై హనుమాన్” నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా, మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన భక్తుడు అరికిళ్ల గంగాధర్ స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. తన కూతురికి మంచి సంబంధం కుదిరి, జీవితంలో సంతోషం రావాలని గతంలో మొక్కిన మొక్కు నెరవేరడంతో, ఆయన స్వామివారికి కృతజ్ఞతగా సుమారు 50 మీటర్ల దూరం మోకాళ్లపై నడిచి, అనంతరం గుడి చుట్టూ పొర్లు దండాలు సమర్పించారు.గంగాధర్ మాట్లాడుతూ, “గతంలో నా కూతురు పెళ్లి సంబంధాల విషయంలో చాలా బాధపడ్డాను. ప్రతి సంవత్సరం స్వామి దీక్ష పట్టి వేడుకున్నాను. అద్భుతంగా, కొద్దికాలంలోనే మంచి సంబంధం కుదిరింది. ఇప్పుడు నాకు మనవడు కూడా ఉన్నాడు. ఇదంతా ఆంజనేయస్వామి కృపే” అని సంతోషంగా తెలిపారు. ఆంజనేయస్వామిపై అరికిళ్ల గంగాధర్‌కు ఉన్న అపార విశ్వాసం, స్వామి దయతో ఆయన కుటుంబంలో సంతోషం నెరవేరిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి గరుడ సేవ



మఠంపల్లి, అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమం జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం, గరుడ సేవ దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం నిత్య అన్నదానంలో 265 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం: మడికొండ సీఐ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 11



ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మడికొండ సీఐ పుల్యాల కిషన్ గ్రామస్థులకు సూచించారు. నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను గుర్తించేందుకు ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటుపై మడికొండ పోలీసుల ఆధ్వర్యంలో టేకులగూడెం గ్రామంలో సీఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని గ్రామస్థులు పేర్కొన్నారు.

# సమాచార హక్కు సామాన్యులకు ఎండమావేనా!

**-నిర్లక్ష్యం మాటున సమాచార హక్కు చట్టం**
**-అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

కామారెడ్డి, అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక )

ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాలు నాలుగు గోడల మధ్యలో పాలన చేస్తున్నట్టు కాకుండా పారదర్శకంగా చేస్తున్నట్టు ఉండాలి. పౌరులకు తెలియని స్థలమనేది ఉండకూడదు. రహస్య ప్రాంతాల్లో అవినీతి పెరిగిపోతుంది. అదే బహిరంగ ప్రదేశాల్లోనైతే నిర్మూలించబడుతుంది అనిఅమెరికా మాజీ అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ అన్నారు. మన దేశంలో సమాచార హక్కు చట్టం ( రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 ) అమలులోకి వచ్చి 2025 అక్టోబర్ 12వ తేదీ నాటికి ఇరవై ఏండ్లు అవుతుంది. దేశ ప్రజాస్వామ్య పునాదిని పటిష్టంగా ఉంచే కీలకమైన చట్టాల్లో ఇది ఒకటి ఓటు హక్కు తర్వాత అంతటి ప్రాధాన్యత కూడా దీనికే ఉంది. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి రెండు దశాబ్దాలైన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఇన్నేండ్లైనా కానీ.. ఆర్టీఐ అమలు తీరు ‘మేడి పండు చందం’గానే ఉంది. సమాచార పారదర్శకతపై ప్రభుత్వాలు, అధికారులు చెప్పే మాటలకు.. చేతల్లో పొంతనే లేదు. సమాచార హక్కు ద్వారా ఆఫీసుల్లో పాలన రికార్డుల వివరాలను పొందడానికి ఎన్నో సవాళ్లను, అడ్డంకులను, వైఫల్యాలను ఎదుర్కొం టున్నారు. దీనికి పాలకులు, అధికారుల నిర్లక్ష్యం, పొరపాట్లు, వ్యవస్థాగత లోపాలు వంటివే కారణాలుగా ఉన్నాయని చెప్పొచ్చు.

**దేశ చట్టాల్లో ఇదొక మైలురాయి**

రాజ్యాంగం తర్వాత అంతటి ప్రాముఖ్యత ఆర్టీఐకే దక్కింది. పార్లమెంట్ చేసిన చట్టాల్లో ఇదొక మైలురాయిగా నిలిచిపోయింది. అవినీతి నిర్మూలన, విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని తగ్గించడంతోపాటు పారదర్శకతను పెంపొందించడం, సుపరిపాలనను అందించడం ఈ చట్టం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. పంచాయతీ నుంచి ప్రధాని ఆఫీసు దాకా.. వివిధ స్థాయిల్లో జరిగే అవినీతిని బయటపెట్టడం, జవాబుదారీతనాన్ని పెంచడం, అభివృద్ధి, సంక్షేమాలపై తెలుసుకోవడం, ప్రభుత్వ రికార్డుల తనిఖీ ఆర్టీఐ సామాన్యులకు కల్పించిన ఒక ప్రధాన అస్త్రం కూడాఇది అమలులోకి వచ్చి ఇరవై ఏండ్లే అయినా.. దీనికి తొలి అడుగు పడినది దశాబ్దాల కిందటే అని చెప్పొచ్చు. 1976లో ఉత్తరప్రదేశ్ స్టేట్ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పని తీరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తప్పకుండా ఇవ్వాల్సిందే.! సమాచార హక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమని, స్వేచ్ఛ హక్కు 19(1)(ఏ)లో ఇమిడి ఉందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే సమాచార హక్కు చట్టం రూపొందించుకోవాలనే ఆలోచన పాలకుల్లో వచ్చింది. అనంతరం 2005 నుంచి అమలులోకి వచ్చింది.

**ఎన్ని విజయాలోఅన్ని అడ్డంకులు**

రెండు దశాబ్దాల కాలంలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారులు సాధించిన విజయాలెన్నో ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా .. 2జీ స్పెక్ట్రం కేటాయింపులు, కామన్వెల్త్ గేమ్స్, కోల్ గేట్ స్కామ్ అవినీతి గుట్టు బయట పెట్టడంలో ఆర్టీఐ కీలకంగా నిలిచింది. జాతీయ ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్, రికార్డుల తనిఖీలో ఎంతో సమర్థవంతంగా వినియోగించుకునేలా దోహదపడింది. ఇక దరఖాస్తుదారులకు అడ్డంకులు కూడా చాలా ఎక్కువే. సమాచారం ఇచ్చేందుకు అధికారులు కావాలనే ఆలస్యం చేయడం, లేదా అసంపూర్తిగా ఇవ్వడం, లేదంటే దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితులను నూటికి తొంభై శాతం మంది ఎదుర్కొంటుంటారు. అవినీతి బహిరంగ పరిచే ఆర్టీఐ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడడం, దాడులు వంటివి చేస్తున్నారు. ఇప్పటివరకు వందల మంది కార్యకర్తలు హత్యకు గురయ్యారు. వేలమంది దాడులు ఎదుర్కొన్నారు. దేశంలో సామాన్యులు సమాచార హక్కును పొందడంలో ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులను ఎదుర్కొంటున్నట్టు సర్వేలు తేల్చిచెబుతున్నాయి. 30 రోజుల గడువులోపు ఇవ్వాల్సిన సమాచారానికి నెలల, ఏండ్లకు ఏండ్లు ఎదురు చూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం, పారదర్శకత పాటించకపోవడం కారణాలని సమాచార నిపుణులు సైతం పేర్కొంటున్నారు.

**అవగాహన కల్పించని ప్రభుత్వాలు**

దేశంలోని పౌరులకు ఆర్టీఐ ఒక శక్తిమంతమైన సాధనం అయినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో సరిగా అవగాహన కల్పించడం లేదు. ప్రచారమూ చేయడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలామందికి ఆర్టీఐ ఉందనేది కూడా తెలియదు. తద్వారా ఆఫీసుల్లో సమాచారాన్ని పొందే హక్కు సామాన్యులకు దక్కడం లేదు. పాఠశాల స్థాయి నుంచే సమాచార హక్కు ప్రాధానత్యపై అవగాహన పెంపొందించాలి. కేంద్ర, రాష్ట్రాల కమిషన్ల వెబ్సైట్లు కూడా యూజర్ -ఫ్రెండ్లీగా లేవు. అప్లికేషన్ల ఫాలోఅప్, ఓటీపీల్లో లేట్, పేమెంట్ ఫెయిల్యూర్లు వంటి టెక్నికల్ ఇష్యూలు దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారాయి. దరఖాస్తుదారులు కావలసిన సమాచారం పొందేందుకు నగదును చెల్లిస్తున్నా. సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని సరిగా అమలు చేయకుండా నీరుగార్చుతున్నారు. ఇలాంటివి కూడా చట్టాన్ని బలహీనం చేస్తూ.. పారదర్శకతకు విఘాతంగా మారాయి. ఆర్టీఐ కమిషన్లను బలోపేతం చేసి.. డిజిటల్ టెక్నాలజీని మెరుగుపరచాలని దరఖాస్తుదారులు, సమాచార నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్టీఐ విజయవంతం అమలవ్వాలంటే కమిషన్లను క్రమానుగతంగా బలోపేతం చేస్తుండాలి. మౌలిక వసతులు కల్పిస్తుండాలి. దరఖాస్తులను, అప్పీళ్లను సకాలంలో పరిష్కరించాలి. ఇలా సమాచారం వేగంగా, స్పష్టంగా పొందినప్పుడే సామాన్యులు ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా భాగస్వాములవుతారు. ఇలా చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ఆఫీసుల్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటే.. ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. మెరుగైన సేవలను అందడంతోపాటు అధికారుల్లో పారదర్శకత కూడా పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. ఇలాంటి చర్యలు తీసుకున్నప్పుడే ప్రజాస్వామ్య విజయవంతానికి ఓటు హక్కు మాదిరిగానే సమాచార హక్కు తయారవుతుంది.

**పేరుకుపోతున్న లక్షల దరఖాస్తులు**

దేశంలో కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరుగా సమాచార హక్కు కమిషన్లు ఉన్నప్పటికీ ఎవరూ.. చట్టాన్ని సరిగా అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్రాల్లోని కమిషన్లలో ఏటేటా లక్షల్లో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. అప్పీళ్లపైనా విచారణ వేగంగా, సరిగా జరగడంలేదు. ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే. సకాలంలో నియామకాలు చేయడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన వ్యక్తులను నియమించడం లేదు. ఇలాంటి ఆరోపణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి సందర్భానుసారం సామాజిక మాధ్యమాల్లోనూ చూస్తుంటాం కూడా. 2019లో సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 13, 16లను కేంద్ర ప్రభుత్వం సవరించి.. సమాచార కమిషనర్ల పదవీ కాలాన్ని నిర్ణయించే బాధ్యతను కట్టబెట్టుకుంది. కేంద్రం తీరుతో సమాచార కమిషనర్ల స్వతంత్రతకే ముప్పు తలెత్తిందని, సమాచార హక్కు చట్టం ఉనికి ప్రమాదమని సమాచార నిపుణుల నుంచి విమర్శలెన్నో వచ్చాయి. ఆర్టీఐ జబ్బుపడిన చట్టంగా మారిందని వ్యాఖ్యలు కూడా చేశారు.

# తర్నికల్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు...

**-మాజీ ఎంపిటిసి చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు లేక దొంగతనాలు,ప్రమాదాలు జరుగుతున్నాయి,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, స్వీయారక్షణ కోసం, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చున్నారు.నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సామాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం ఉంటుందని




కాబట్టి దృష్టిలో ఉంచుకొని తన సొంత డబ్బులు (7 లక్షలు) ఏడు లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు పవన్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీసీ కెమెరాలు ఉండడంవల్ల గ్రామంలో ఎటువంటి సంఘటనలు



జరగకుండా ఉంటాయని గ్రామస్తులు అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నిజాముద్దీన్,ప్రశాంత్, జహంగీర్, యూసుఫ్, కావాలి మల్లేష్, సుధాకర్, హుస్సేన్,మహేష్, కొండల్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశం బి.సి. రిజర్వేషన్లు - ఉద్యమ కార్యాచరణ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 11

దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏండ్లు కావస్తున్నపటికీ మెజార్టీ సమాజమైన బి.సి లకు రాజకీయ రంగంలో, పాలనలో వాటా లేకపోవడం దుర్మార్గం. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి వాటా కోసం గత 70 ఏండ్లుగా నాయకులు, సమాజపోరాటం చేస్తూనే ఉన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ మొదలుకొని కామారెడ్డి డిక్లరేషన్ అమలు వరకు ఎన్నో పోరాటాలు చేశారు. కుల జనగణన చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో వాటా కోసం నిరహార దీక్షలు, పాదయాత్రలు చేసిన ఆధిపత్య పాలకుల్లో చలనం లేదు.మండల్ కమీషన్ అమలుకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేసిన ఆధిపత్య వర్గాల వారు తెలంగాణ రాష్ట్రం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా కూడా కేసులు వేసి అడ్డుకుంటున్నారు. ఆధిపత్య వర్గాల వారికి మేలు చేసే EWS లాంటి చట్టాలను రాత్రికి రాత్రే తీసుకొచ్చే ఆధిపత్య పాలకవర్గాలు బి.సి రిజర్వేషన్ల కోసం మాత్రం చట్టం చేయడం లేదు. బి.సి ల ఓట్లతో గద్దెనెక్కుతున్న పాలకులు వాటా ఇవ్వడానికి మాత్రం అడ్డుకాలు వేస్తున్నారు. పాలకులకు తోడు న్యాయ వ్యవస్థలో ఉన్న ఉన్నత న్యాయమూర్తులు కూడా కుంటి సాకులు చెపుతూ బి.సి లకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారు. పాలకులు ఆధిపత్య వర్గాల వారే, న్యాయమూర్తులు కావడం వల్ల బి.సి లకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారు. కాకా కలేల్కర్ నుండి కామారెడ్డి వరకు బి.సి లకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు




ఉన్నాయనే విషయాన్ని బి.సి సమాజం గుర్తించాల్సిన అవసరముంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బి.సి ఉద్యమ సమాజం ఎలాంటి వ్యూహాలు రచించి ముందుకు సాగాలో చర్చించడం కోసం హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో రేపు (11-10-2025) మ. 2.00 నుండి సా. 5.00 గం. వరకు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజల సలహాలు సూచనలు తెలపాలని విజ్ఞప్తి బి.సి చైతన్య వేదిక ఆల్ ఇండియా ఒబిసి జాక్

# కోటగిరిలో రైతులు ధర్నా రాస్తారోకో

-కొనుగోలు కేంద్రాలలో తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

-యాసంగి బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని రైతులు డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 11.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు యాసంగి బోనస్ డబ్బులు 500 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాస్తారోకో ధర్నా చేపట్టారు. యాసంగి బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. బోనస్ డబ్బుల చెల్లించే విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేవరకు రైతులు ధర్నా రాస్తారోకో విరమించేది లేదని బిస్మించారు.





ధర్నా చేపడుతున్నారని సమాచారం అందడంతో సంఘటన స్థలానికి రుద్రూర్ ఎస్ఐ సాయన్న తహసీల్దార్ గంగాధర్ చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని రైతులకు తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి తహసిల్దార్ గంగాధర్ కు వర్షాకాలం ధాన్యానికి బోనస్ ఇచ్చేలా చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్ మోరే కిషన్ వల్లేపల్లి శ్రీనివాసరావు దేవేందర్ బొట్టే గజేందర్ పుల్లెల మోహన్ రావు వేముల నవీన్ మామిడి శ్రీనివాస్ గంగప్రసాద్ గౌడ్ కాపుగాండ్ల శ్రీనివాస్ మామిడి నవీన్ మోరే గౌతమ్ పాల గంగారాం రాజు సుద్దాం నవీన్ తోట విజయ్ ఇందూర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ డేటా ఆపరేటర్ల ఆసుపత్రి ముందు ధర్నా

కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జనరల్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ డాటా ఆపరేటర్లు, ఆక్సిజన్ ప్లాంట్ ఆపరేటర్లులను విధుల్లోకి తీసుకోవాలని గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ డేటా ఆపరేటర్లు, ఆక్సిజన్ ప్లాంట్ ఆపరేటర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అమిన్ ఉద్దీన్, ఇమ్రాన్, గంగాధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విధుల్లో ఉన్న తాము, అక్టోబర్ ఒకటో తేదీ నుంచి విధుల్లోకి రావద్దని జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు హెచ్చరించారని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా సేవలు అందించడం జరిగిందని,



ఇప్పుడు ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగిందని మళ్లీ విధుల్లోకి చేర్చేలా చర్యలు తీసుకుంటానని చెప్పారనీ, అయితే, సూపరిడెంట్ వెంకటేశ్వర్లు బడ్జెట్ లేదని, విధుల్లోకి వస్తే కూడా జీతాలు ఇవ్వలేనని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, వెంటనే విధుల్లోకి తిరిగి తీసుకోవాలని, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ డేటా ఆపరేటర్లను తొలగించలేదని, కామారెడ్డిలో మాత్రమే ఈ అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. తమ సమస్య పరిష్కారం కాని పక్షంలో పై అధికారులను, అవసరమైతే కోర్టు వరకు వెళ్లి తమ గోడు తెలియజేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు ఖర్చు ఇస్తుందని పేషెంట్ల దగ్గర డబ్బులు కూడా తీసుకుంటున్నారని ఆ వీడియో మా దగ్గర ఉన్నాయని తెలిపారు. మమ్ములను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే ఆ వీడియోలు తీసుకొని పై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వల సాయికుమార్, నర్సింలు, హరి కుమార్, స్వరూప, ఆనంద్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

కామారెడ్డి, అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం జరిగినది ఈ మహాసభలో నూతన కమిటీని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లా డారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను నాలుగు కోడ్ రూపంలో తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కులను హరించి వేసిందని



అన్నారు మన హక్కులను కాపాడుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవాలన్న పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు నా సభలో ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు రాబోయే మూడు సంవత్సరాలు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు జిల్లాలో అన్ని పోరాట కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు నూతన జిల్లా కమిటీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర కార్యదర్శిగా రాజశ్రీ కోశాధికారిగా మమత ఉపాధ్యక్షులుగా మంజుల నాగమణి అనిత సహాయ కార్యదర్శులుగా విజయ లావణ్య పల్లవి వీరితోపాటు 35 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చు: హైకోర్టు

కామారెడ్డి, అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక )

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు సంబంధించి హైకోర్టు కీలక నిర్ణయం వెల్లడించింది. బీసీ రిజర్వేషన్ల శాతంపై వచ్చిన సవాళ్ల నేపథ్యంలో కోర్టు గురువారం స్టే విధించింది. ఈ ఉత్తర్వుల పూర్తి వివరాలు అర్థరాత్రి అధికారికంగా అందుబాటులోకి వచ్చాయని న్యాయవర్గాలు వెల్లడించాయి. హైకోర్టు పేర్కొన్నదేమిటంటే, ఎన్నికలకు గడువు పూర్తయిన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా, పాత విధానం ప్రకారమే ఎన్నికలు నిర్వహించవచ్చని. కొత్త రిజర్వేషన్ల ప్రక్రియను అమలు పరచాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం గరిష్ఠ




పరిమితి లోపు ఉన్న రిజర్వేషన్లతోనే ఎన్నికలను కొనసాగించడం సాధ్యమని తీర్పు ఇచ్చింది. కోర్టు మరొక ముఖ్య సూచన చేస్తూ, 50 శాతం పరిమితిని మించకపోవడం ద్వారా రాజ్యాంగ సూత్రాలు కాపాడబడతాయని అభిప్రాయపడింది. అంతేకాక, బీసీ రిజర్వేషన్లు అధికంగా ఉన్న స్థానాల్లో గరిష్ఠ పరిమితిని మించనివి మాత్రమే అమలులోకి తీసుకురావచ్చని స్పష్టం చేసింది. ప్రస్తుతం నిలిపివేసిన బీసీ రిజర్వేషన్లకు బదులుగా 17 శాతం అదనపు సీట్లు ఓపెన్ కేటగిరీగా ఉంచాలని కోర్టు సూచించింది. దీంతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన స్పష్టత ఏర్పడే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపారు. హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు వెలువరించిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు స్థానిక సంస్థల విభాగం తదుపరి చర్యలపై సమన్వయం జరుపుతున్నట్లు సమాచారం.

# కోతుల బెడదను అరికట్టాలి

-కోతుల దాడిలో గాయపడిన రైతు సుబ్బారెడ్డిని పరామర్శించిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేట గ్రామానికి చెందిన కొల్లు పెద్ద సుబ్బారెడ్డి కోతుల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు,పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆయన,కుమారుడు కొల్లు ప్రభాకర్ రెడ్డి గృహంలో విశ్రాంతి, పొందుతున్న సుబ్బారెడ్డిని శనివారం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పరామర్శించారు.



ఆరోగ్యం విషయమై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం,ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్, తో ఫోన్లో మాట్లాడారు. కోతుల సమస్యను అరికట్టాలి , పాల్వంచ మండలంలోని,అన్నీ గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువైందనీ, పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని,



మనుషులను కురుస్తున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలని,కొత్వాల, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, షేఖ్ గద్దర్ బాషా, కొల్లు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పానుగంటి శ్రీనివాస్ అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలంలోని పిల్లోని గూడ గ్రామానికి చెందిన పానుగంటి శ్రీనివాస్ 29 కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. తన కుమారుడు కిషోర్(12)ను ఇబ్రహీంపట్నంలోని చింతపల్లిలో హాస్టల్లో చేర్పించగా అక్కడ తనకి నచ్చక రోజూ ఏడవడంతో అతనిని ఇంటికి తీసుకొని వచ్చాడు. శ్రీనివాస్ కు అప్పులు ఉన్నట్లు వాటి నిమిత్తం బాధపడుతున్నట్లు కుటుంబీకులైన యాదయ్య, ఈశ్వర్ కు చెప్పాడు. కొడుకు హాస్టల్ నుండి తిరిగి రావడం, అప్పులు ఎంతగానో బాధించడం తనను బాదిస్తున్నట్లు తెలిపాడు. బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటానని పొలం వద్దకు వెళుతుండగా నచ్చజెప్పి ఇంటికి తీసుకురావాలని కుటుంబీకులు ప్రయత్నించగా వారిని త్రోసివేసి శ్రీనివాస్ వెళ్లిపోయినట్లు తెలిపారు. వెళ్లిన శ్రీనివాస్ ఫోన్ ఇంటివద్దె పెట్టి వెళ్లిపోయాడు. చుట్టుపక్క ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించిన ఆచూకీ లభించకపోవడంతో కుటింబికులు పోలీసులను నాశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఇందూర్ పాఠశాలలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ నియంత్రణ సదస్సు ఏర్పాటుచేసి విద్యార్థులతో ర్యాలీ తీయడం జరిగింది

తెలంగాణ పత్రిక. బోధన్. అక్టోబర్ 11.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఇందూరు పాఠశాలలో కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వాడవద్దు కార్టూన్ క్యారీ బ్యాగ్ వాడాలని విద్యార్థుల తెలియజేయడం అలాగే బోధ న్ పట్టణ ప్రజలకు తమ పాఠశాల విద్యార్థుల ద్వారా కార్టూన్ క్యారీ బ్యాగ్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎన్సిసి విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఇందూరు పాఠశాల నుంచి ర్యాలీ మొదలుకొని ఆచంపల్లి ఒకటో వార్డు మొత్తం తిరుగుతూ కార్టూన్ క్యారీ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఇందూర్ పాఠశాల కరస్పాండెంట్ కిషోర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం అలాగే మీడియా మిత్రులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడొద్దని ప్రజలకు చెప్పుకుంటూ కార్టూన్ క్యారీ బ్యాగులు పంచడం జరిగింది.






# సాయినాథుని సన్నిధిలో కార్పొరేటర్ శాంతి శేఖర్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11( తెలంగాణ పత్రిక )

నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పుట్టినరోజును షిరిడి సాయినాధుని సన్నిధిలో కుటుంబంతో నిరాడంబరంగా జరుపుకున్నారు సుమారు 10 సంవత్సరాలు నాచారం డివిజన్ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు సాయినాధునికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది నాచారం డివిజన్ ప్రజలంతా ఎల్లకాలం సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చిటిపోలు శ్రీనివాస్ డాక్టర్ సరితా శ్రీనివాస్ సాయి దేవ్ సాహితీ చిటిపోలు అనికేత్ నారాయణ పాల్గొన్నారు.

# మఠంపల్లి అండర్ బ్రిడ్జి నీటి నిల్వ పై స్పందించిన అధికారులు

-సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన అక్బర్ కు అభినందనలు

మఠంపల్లి, అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి, రఘునాథపాలెం గ్రామాల మధ్య కప్పల వాగు వద్ద రైల్వే బ్రిడ్జ్ క్రింద వరద నీటి నిల్వ గురించి రైల్వే పై అధికారులకి, గ్రామ పంచాయతి అధికారులకు విషయం తెలియపరచి, సమస్యను పరిష్కరించిన రఘునాథపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అక్బర్ కి రైల్వే అధికారులకు, మఠంపల్లి గ్రామ పంచాయతీ అధికారికి నీటి నిల్వ సమస్యను పరిష్కరించరించిన అక్బర్ కి రెండు గ్రామాల ప్రజలు కృత్షతలు తెలిపారు.



## గిరిజన బిడ్డకు ఆర్థిక సహాయం అందించిన అల్లం. బాలకిషోర్ రెడ్డి



గ్రామం:- దశ్రు తండామండలం:- గీసుగొండ

గీసుగొండ. మండలం లోని దశ్రు తండా కు చెందిన కేలోత్. ప్రవంతి,D/o రవి ఈసంవత్సరం నీట్ పరీక్ష లో మంచి ర్యాంక్ సంపాదించి రిమ్స్ ఆదిలాబాద్ మెడికల్ కాలేజీ నందు ఎంబిబిఎస్ సీటు సంపాదించింది ఫీజు నిమ్మితం పజాసేవ పారిశ్రామిక వేత్త శనివారం రోజు మనుగొండ లోని స్వగృహం లో 50,000 యాభై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని. రాజకుమార్ రడం. భరత్, కేలోత్. స్వామీచౌహన్, బాధవత్. చెంద్రభాను పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో చోరీపడ్డ దొంగలను పట్టుకున్న పోలీసులు



ముధోల్:11అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తోపాటు తానూర్ మండలాల్లో మద్యం దుకాణాల్లో వరుస దొంగతనాలకు పాల్పడిన దుండగులను పట్టుకున్నట్లు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. శనివారం భైంసా పట్టణంలోని ఎస్ డి పి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం తాడ్ బిలోలి కి చెందిన వినోద్, నవీన్, దిలీప్, రోహిత్, రోహన్ తో పాటు మరొక స్నేహితుడితో కలసి మద్యం దొంగలించినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ముధోల్ ,తానూర్ మద్యం దుకాణంలో రూ. 2లక్ష ల 50వేలు,రూ. 80వేలను దొంగతనం చేశారన్నారు. మద్యం బాటిల్లను నిజామాబాద్ లోని రెంజల్ గ్రామంలోని బెల్టు షాపుల్లో విక్రయించినట్లు పేర్కొన్నారు. ముధోల్,తానూర్ ఎస్సైను బి ట్ల పెర్సిస్, జుబేర్ పోలీసు సిబ్బందిచే దొంగలను పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ సమాజంలో సీఐ మల్లేష్, ఎస్సైలు బిట్ల పెర్సెస్, జుబేర్ తోపాటు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



గుండాల మండలంలోని మాసన్ పల్లి, పెద్ద పడి శాల, వస్తా కొండూర్, మరిపడిగా గ్రామాల్లో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీపీ నత్తి లక్ష్మయ్య సోదరుడు నత్తి సోమయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు వంగాల మల్లేష్ మాతృమూర్తి వంగాల శాంతమ్మ, పంగ జనార్ధన్ సతీమణి పంగ జయమ్మ, మరిపడిగా గ్రామనికి చెందిన వడ్లకొండ సోమక్క ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ప్రగాడ సానుభూతిని తెలిపి మనోధైరాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మచ్చ చెన్నారెడ్డి, అట్ల నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బబ్బురి సుధాకర్,గిరి కత్తుల శ్రీనివాస్,టి. శోభన్ బాబు, పసుల నాగరాజ్, సోమ నరసయ్య, అట్ల రంజిత్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి లో మట్టా దయానంద్ పరామర్శలు

పెనుబల్లి, అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక)



పెనుబల్లి లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి ప్రదాత టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శనివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పెనుబల్లి గ్రామం లో కీ " శే " లు వంగా శేషయ్య దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పెనుబల్లి గ్రామం లో కీ " శే " నాగుల అభినవ్ బాబు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పెనుబల్లి గ్రామం లో కీ " శే " లు బలగాని సావిత్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, చిన్న స్వామి, బొర్రా కోటేశ్వరరావు, దాము, కిరణ్, రాధాకృష్ణ, పెనుబల్లి మండలం, పెనుబల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్,ప్రజలు, పాల్గొన్నారు.

## నేను ఇదే ZPSS పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాను









-నాడు పాఠశాల అభివృద్ధి కొరకు మాటిచ్చాను,...నేడు రూ. 5 కోట్లు మంజూరు చేయించా

-రూ. 2 కోట్లతో మహిళా డిగ్రీ కాలేజి భవన నిర్మాణానికి నిధులు మంజూరులిఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... నేను మాటలు మనిషిని కాదని చేతల్లో చూపిస్తానని అన్నారు....

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 11 :-

ఇటీవల భారీ వర్షంలో నీటమునిగిన ఇచ్చొడ రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలను నడుమంటి నీటిలో సందర్శించి ఆనాడు వారికి మాట ఇచ్చి ఈరోజు పాఠశాల అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలల అభివృద్ధి కొరకు రూ. 10.50 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. అన్నారు.

-ఇచ్చోడ జడ్పీస్ - 5.00కోట్లు
-ఇచ్చోడ ట్రైబల్ వెల్ఫేర్ (బాయ్స్) - 1.00 కోటి
-ఇచ్చోడ గర్ల్స్ డిగ్రీ కాలేజీ - 2.00 కోట్లు
-ఇచ్చోడ ట్రైబల్ వెల్ఫేర్ (గర్ల్స్) - 50.00 లక్షలు
-నేరడిగొండమండలం లోని లకంపూర్కు ట్రైబల్ వెల్ఫేర్ (గర్ల్స్) - 1.00 కోటి
-నేరడిగొండ కుంటాల ట్రైబల్ వెల్ఫేర్ (గర్ల్స్) - 1.00 కోటి

శనివారం రోజునా ఇచ్చొడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో గల జడ్పీస్ పాఠశాలను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఇదే జడ్పీస్ పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాయని పాఠశాలను అభివృద్ధి చేస్తానని గతంలో మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించానని, అదేవిధంగా జనరల్ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేయించానని, గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మరమ్మతుల కొరకు రూ. 1 కోటి, నెరడిగొండ మండలంలోని లఖంపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 1 కోటి, కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ కొరకు రూ. 1 కోటి, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ఇచ్చొడ బాలికల రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలను భారీ వర్షంలో వెళ్లి పరిశీలించి ఆనాడు వారికి మాట ఇచ్చి ఈరోజు వారికి రూ. 50.00 లక్షలు మంజూరు చేయించానని త్వరలోనే అన్ని పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

## స్వదేశీ వస్తువులు వాడండి అని చెప్పే ప్రభుత్వం కల్లుగీత వృత్తిని ఎందుకు ప్రోత్సహించడం లేదు

-గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతు వెంకటరమణ గౌడ్

కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దేశీయ వస్తువులను వాడాలని ప్రధానమంత్రి చెప్తున్నారు ప్రకృతి ప్రాణ్యం నీర కళ్ళును ఎందుకు ప్రభుత్వాలు ప్రోత్సహించడం లేదని కల్లుగీత సంగం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణా గౌడ్ అన్నారు కల్లుగీత చెట్లపై ఆధారపడ్డ లక్షల మంది గౌడ కుటుంబాలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు శనివారంకల్లుగీత కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకట్ గౌడ్ అధ్యక్షతన ఆర్ఎంబి కార్యాలయంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణరాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ గారు చెబుతున్నారని ప్రకృతి పానీయం నీరా , కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని రమణ అన్నారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని అన్నారు. ఇన్ని ఏండ్ల లో కేంద్ర బిజెపి సర్కార్ ఒక్క పథకమైనా గీత



కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. తామే పెంచిన జీఎస్టిని తగ్గించి ప్రజలు పండుగ చేసుకోండని ప్రధాని అంటున్నారు.నిరుపేదలైన వారందరికీ ఇంటికి 20 లక్షలు ఇవ్వండి అప్పుడు సంబరంగా పండుగ చేసుకుంటామని అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులని కోటీశ్వరులను చేస్తామంటున్నారు కల్లుగీత సొసైటీ సభ్యులు స్వయం పోషకంగా జీవిస్తున్నారు కదా వీరి గురించి ఎందుకు ఆలోచించరని వారు ప్రశ్నించారు. వృత్తిని ఆధునికరించి,నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి సిరిపురం రమేష్ మాట్లాడుతూ వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని. పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు.చెట్ల పెంపకానికి సొసైటీ కి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇచ్చి హైబ్రిడ్ తాటి ఈత వనాలు పెంచాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రతి జిల్లాలో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,కల్తీ కల్లు పేరు తోటి కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని రైతు బీమా తరాలోనే గీత కార్మికులందరికీ గీతన్న భీమా ను అమలు చేయాలని అన్నారు,జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 19 న కల్లు గీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవలు నిర్వహించి, అన్ని మండల మహాసభలు నిర్వహించి నవంబర్ 11న జిల్లా మహాసభ నిర్వహిస్తామని, ఈయొక్క మహాసభల్లో కల్లు గీత కార్మికులు గౌడ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్,రవీందర్ గౌడ్ శంకర్ గౌడ్,మోహన్ గౌడ్, కార్యదర్శులు రమేష్ గౌడ్, రాజా గౌడ్,కమిటీ సభ్యులు స్వామి గౌడ్,హనుమ గౌడ్ కృష్ణ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

-స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం: ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం,



బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్పూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు



వెంటనే చైల్డ్ హెల్ప్లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ మోడల్ వైకుంఠధామాన్ని అతి త్వరలో అందుబాటులోకి తెస్తాం

-ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైకుంఠధామాన్ని డిసెంబర్ చివరి కల పూర్తి చేస్తాం

-కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11( తెలంగాణ పత్రిక )

చిల్కానగర్ డివిజన్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మోడల్ వైకుంఠధామం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక తో మాట్లాడుతూ కాంట్రాక్టర్ తో పనులను త్వరత గతిన పూర్తి చేయించాలని, బర్నింగ్ ప్లాట్ ఫామ్, బాత్రూమ్స్ , దింపుడు గళం, పూజా మందిరం శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించే



విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైకుంఠధామానికి ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అదేవిధంగా వైకుంఠ దామం చుట్టుపక్కల బాగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం



కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,మాస శేఖర్,చేర్యాల శ్రీనివాస్ శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వండి

**-ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు ఈరోజు జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు వెళ్తుందని అన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని.. అన్ని విధాలుగా ఎన్నికలకు సిద్ధం అవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతీ ఒక్కరినీ కలుపుకొని



వెళ్లాలని చెప్పారు.. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని భరోసా కల్పించారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరియు నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.. ప్రతిపక్షాల విమర్శలకు ఎప్పటికప్పుడు ధీటుగా బదులిస్తూ, ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు..



స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, ఆ దిశగా వ్యూహాత్మకంగా పని చేయాలని క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు.. జుక్కల్ నియోజకవర్గంలో 20 నెలల్లో సుమారు రూ. 9 కోట్ల విలువ చేసే ఎల్వోసీలు మంజూరు చేశామని, పేదల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు..

# మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా



చూడాలని అన్నారు.భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజుమెనూ కచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండుటకు చదువుతోపాటు



క్రీడలు కూడా ఆడాలని, విద్యార్థుల కొరకు బాస్కెట్బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు తాహసిల్దార్, ప్రిన్సిపాల్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైఆర్ జి కేర్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి, సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు

అక్టోబర్ 11 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఎయిడ్స్ క్షయ సుఖ వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్థాయి మీటింగ్ లింక్ వర్కర్ నాగమణి మాట్లాడుతూ హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదని ఎయిడ్స్ వ్యాధి నాలుగు రకాలుగా వస్తుందని అన్నారు సురక్షిత లైంగిక సంబంధాల వల్ల కలుషిత సూదులు చిరంజీలు కలుషిత రక్త మార్పిడి హెచ్ఐవి సోకిన



తల్లిదండ్రుల నుండి జన్మించిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని ఆమె తెలిపారు ఏ ఆర్ టి మందులు వాడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుండి 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని ఎయిడ్స్ వ్యాధి చాప కింద నీరుల విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జ్యోతి లింక్ వర్కర్ నాగమణి సూపర్వైజర్ నందిని, చిన్న గోపతి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఓట్ చోరికి పాల్పడి దేశంలో బీజేపీ గద్దెనెక్కింది

**-ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చౌరీకి పాల్పడి దేశంలో బిజెపి గద్దనెక్కిందని




విమర్శించారు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వం పై ఓట్ చోరీ పై పోరాటం,బిజెపి చేస్తున్న మోసాలు గ్రామ గ్రామలలో వివరించాలని కోరారు.. కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారం అడ్డం పెట్టుకొని కేంద్ర ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో బడుగు బలహీన వర్గాల ఓట్లను తొలగించి బహుబలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని భావించిన బిజెపి పార్టీ వాళ్ళ ఓట్లను తొలగించి అధికార గద్దెనెక్కిందని అన్నారు..కర్ణాటక రాష్ట్రంలో ఒకే ఇంటి నెంబర్తో ఒకే ఇంట్లో 80 నకిలీ ఓట్లను తయారు చేశారని ఇలాంటివి కేవలం కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో బిజెపి పార్టీ ఇలానే చేసిందని అన్నారు..

# విద్యాసంస్థలకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయి లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**-లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
**-విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి నాగరాజు,జేఏసీ కన్వీనర్ ఆర్ గౌతమ్ కుమార్ వెల్లడి**

తెలంగాణ దినపత్రిక: అక్టోబర్ 11.

బోధన్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యం న పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి నాగరాజు జేఏసీ కన్వీనర్ ఆర్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులు విద్యను అభ్య సించడం కొరకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ తీసుకువచ్చారని ఒక్కో విద్యార్థికి హాస్టల్



విద్యార్థులకు సంవత్సరానికి 42 వేల రూపాయలు ,డేస్ కాలర్ విద్యార్థులకి 25వేల రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా గత నాలుగు సంవత్సరాల నుండి ప్రైవేట్ విద్యా సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడంతో దసరా నుండి తరగతి గదిలోకి విద్యార్థులని అనుమతి ఇవ్వకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు చేతులెత్తేసిన దుస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు, అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన స్పందించ కపోవడం చాలా బాధాకరమన్నారు ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా పేద విద్యార్థులు విద్యకు దూరమవు తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అవైలబుల్ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల బకాయిలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని విద్యార్థి సంఘాల జేఏసీ తరపున వారు డిమాండ్ చేశారు విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ సహించేది లేదని వారు తేల్చి చెప్పారు ఇప్పటికైనా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ లు సంజయ్,ప్రశాంత్ నాయకులూ కిరణ్ రాజన్న హన్మ0డ్లు తదితరులు పాల్గొనడం జరిగినది.

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్



వేంసూరు, అక్టోబర్ 11 (తెలంగాణపత్రిక)

వేంసూరు మండలం లచ్చన్న గూడెం గ్రామంలో ఆదివారం జరిగిన కర్రీ చెన్నారావు కుమారుడి వివాహ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి నియోజకవర్గంలో శనివారం రోజున పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు నిజమైన వరమని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. జనగామ జిల్లాకు చెందిన జూల స్రవంతికి రూ.37 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును రామచంద్రాపురం పట్టణంలో ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జనగామ పర్యటన సందర్భంగా స్థానిక కార్యకర్తలు స్రవంతి సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సీఎం సహాయనిధి ద్వారా సాయం అందించేలా చర్యలు తీసుకున్నాను అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పథకంతో పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ అత్యుత్తమ వైద్యం అందుతుందని చెప్పారు.పేదల అభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.ు

## కొట్టే అన్నమ్మకు నివాళులర్పించిన దాసరి శ్రీనివాస్



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో వృద్ధాప్యం తో ఈనెల 1వ తేదీన కొట్టే రాజశేఖర్ తల్లి కొట్టే అన్నమ్మ అకాల మరణం చెందారు. ఈసందర్భంగా శనివారం రోజున గ్రామంలో అన్నమ్మ దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గజరైన మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రావు,అన్నమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సంఘం నాయకులు జమ్మి వీరబాబు, చింతపల్లి వెంకన్న,దామాల వెంకటేశ్వర్లు, దశరథం పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా లో అంతరాయం

పాలకీడు తెలంగాణ పత్రిక అక్టోబర్ (11)

ది 12.10.2025 ఆదివారం నాడు 33/11 కెవి జాన పహాడ్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 09.00 గంటల నుండి 11.00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని

-ఏఈ పందిరి శ్రీనివాస్ కోరారు

# ఎల్ఓసి చెక్కు అందేయత

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా



శివంపేట/తెలంగాణ పత్రిక అక్టోబర్ 11

శివంపేట మండల కేంద్రానికి చెందిన జంగం రాజు భార్య జంగం జ్యోతి అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో. 3,50,000 మూడు లక్షల యాభై వేలు రూపాయల ఎల్ ఓ సి చెక్కును శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా చేతుల మీదగా బాధితుడికి అందజేశారు

# వేములవాడలో కొండచిలువలను బంధించిన స్నేక్ క్యాచర్..

- కొండచిలువలను పట్టి దూర ప్రాంతంలో వదిలిన జగదీష్‌ను సన్మానించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి..




వేములవాడ, అక్టోబర్,11, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి కొండచిలువలు జనావాసాల్లోకి వచ్చాయి. ముఖ్యంగా బైపాస్ రోడ్డు, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయ సమీపంలో ఈ కొండచిలువలు తిరుగుతుండటంతో స్థానికులు, భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రజల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన స్థానిక స్నేక్ క్యాచర్ మాదాసు జగదీష్ తన చాకచక్యం, అనుభవంతో ఆ కొండచిలువలను సురక్షితంగా పట్టుకున్నారు. ఎటువంటి హాని జరగకుండా వాటిని దూర ప్రాంతంలోని అడవిలో వదిలిపెట్టి, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించారు.మాదాసు జగదీష్ సాహసం, సకాలంలో స్పందించి ప్రజల భయాన్ని పోగొట్టిన తీరును స్థానిక ఏఎస్పీ శేషాద్రి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాదాసు జగదీష్‌ను తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రకృతి విపత్తుల సమయంలో అడవి జంతువులు జనావాసాల్లోకి రావడం సహజమని, వాటిని హింసించకుండా పట్టుకుని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రి రెడ్డి పేర్కొన్నారు. భయపడకుండా, వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాదాసు జగదీష్ సేవలను స్థానిక ప్రజలు కొనియాడారు.

# లీగల్ సెల్ కోఆర్డినేటర్ గా సాజిదా



ఆత్మకూర్ : అక్టోబర్ 11, (తెలంగాణ పత్రిక):

జిల్లాన్యాయ సేవా సాధికారిక సంస్థ కోఆర్డినేటర్‌గా సాజిదా బేగం ఎన్నికయ్యారు ఈ మేరకు జిల్లా న్యాయ సేవసాధికారిక సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సాజిదా బేగం పలు స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసి రక్తదాన శిబిరాల వంటి అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సాజిదా పలు సేవఅవార్డులను సైతం సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా సాజిదా బేగం మాట్లాడుతూ గ్రామాల్లో ఉచితంగా మహిళలు వృద్ధులకు న్యాయపరమైన సేవలందించేందుకుగాను కోఆర్డినేటర్‌గా పనిచేస్తానన్నారు. సలహాలు సూచనలు అందించేందుకుతనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో ప్రజలకు కోర్టులు చట్టాలపైన అవగాహన అవసరమని అన్నారు.

# కపాస్ కిసాన్ ఆప్ ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది

- ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 11 :-

కేంద్ర ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోళ్లు కపాస్ కిసాన్ అనే ఆప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని జరపాలని నిశ్చయించగా దాని వల్ల నిరక్ష్యరాస్యులైన రైతులు నష్టపోతారని బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నారు. ఈ సంవత్సరం అసలే అధికంగా కురిసిన వర్షాల వలన పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉండగా వచ్చిన కొంత పంటను అమ్ముకోవాలంటే ఇలాంటి ఆప్ లు తీసు



కొచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని పైగా తేమ 12 శాతనికి పైగా ఉండొద్దన్న నిబంధన తో రైతులు మళ్ళీ దళారుల చేతుల్లో మోసపోయే పరిస్థితి ఉందని అధికంగా కురిసిన వర్షాల వలన తెమశాతం అధికంగా ఉంటుందని ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కూడా కేంద్రం తో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సీసీఐ రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కొరారు. ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు, అలాగే నలుగురు ఎమ్మెల్యే లు బీజేపీకి చెందిన వాళ్లే ఉన్నారు. కావున కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు మేలు జరిగేలా చూడాలని లేదంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల పై ఫీజుల భారాన్ని తగ్గించాలి

- ఫీజులు తగ్గించకపోతే ఆందోళన చేపడుతాం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీవీపీజి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 11:-

కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని TGVP జిల్లా ఆదిలాబాద్ జిల్లాలో శనివారం ఆదిలాబాద్. సంఘ భవనం లో రిక్షా కాలనిలో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి,ఆదిలాబాద్ వరంగల్ ఖమ్మం, జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థుల పై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు




గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800 కు ఐ యు డి ఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300కు ఎస్ డబ్ల్యు ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200కు పెంపుదల చేసి విద్యార్థుల పై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యధావిదంగా కొనసాగిస్తున్నారు.గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు.ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు.గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదిలాబాద్ పట్టణ కన్వీనర్ వెంకట్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బోథ్ నియోజకవర్గ సతీష్ బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గొర్ల నరేందర్ యాదవ్.

# ఆర్.టి.ఐ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- నిర్లక్ష్యం వహించే అధికారుల పైన చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి, అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక )

సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని అందించాలనే లక్ష్యంతో 2005లో అమలులోకి వచ్చింది. ఇప్పటికీ ప్రజలలో పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అవగాహన లోపానికి ప్రధాన కారణాలు ఆర్టిఐ చట్ట సమాచారం సామాన్యుల వరకు సరిగా చేరకపోవడం గ్రామీణ, దూర ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు తక్కువగా జరగడం ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యం, అవగాహన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం సరైన విధంగా లేకపోవడం. పాఠశాల, కళాశాల స్థాయిలో చట్టము గురించి సరైన రీతిలో అవగాహన లేకపోవడం, కొన్నిచోట్ల అధికారులు చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం ప్రజల్లో ఆర్.టి.ఐ వేస్తే సమస్యలు వస్తాయన్న అపోహలు, భయాలు వల్ల సమాచారం సులభంగా పొందలేకపోవడం ప్రభుత్వ ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వచ్ఛంద సంస్థలు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, స్వయం సహాయక సంఘాలు వంటి వేదికల ద్వారా చట్ట ఉద్దేశ్యం ప్రజలకు వివరించాలి. కలెక్టరేట్, మండల కార్యాలయాల్లో అవగాహన వారోత్సవాలను నిరంతరంగా నిర్వహించాలి. ప్రజల బాధ్యతప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం కోరితే అది అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఆర్టిఐ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రజాస్వామ్యం బలోపేతానికి దోహదం చేస్తుంది. సమాచారం లోపం, ప్రచార లోపం, అపోహలు వంటి సమస్యలు ప్రజల్లో ఆర్టిఐ చట్టంపై అవగాహన కల్పించినట్లయితే సమాచార హక్కు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరుతుంది. ప్రజలు ఆర్.టి.ఐ చట్టాన్ని సక్రమంగా ఉపయోగించి కావలసిన సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. ప్రభుత్వ అధికారులను పారదర్శకత పెరిగి అవినీతి రహిత నవ సమాజం ఏర్పడుతుంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ సమాచారాన్ని ఉపయోగి ంచడం. అనవసర సమాచార అభ్యర్థనలు ద్వారా అధికారుల సమయాన్ని వృథం చేయడం. సమాచార హక్కుచట్టాన్ని సక్రమంగా ఉపయోగించటం ప్రజా స్వామ్యం కోసం ఎంతో అవసరమైనది కాగా, దుర్వి నియోగం జరగడం వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయి. అందువల్ల ఈ చట్టం దానికి సంబంధించిన నియంత్రణలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

# సిరిగిరి రమేష్ హత్య కేసులో మరో నిందితుడి అరెస్ట్

వేములవాడ, అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో సిరిసిల్ల కు చెందిన మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ హత్య కేసును పోలీసులు చేదించారు. వివరాల్లోకి వెళితే ు చందుర్తి ప్రాంతంలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ స్థాపన కోసం చిర్రం రవి, సిరిగిరి రమేష్ పేరు తో రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే రమేష్ పెట్రోల్ బంక్ ఇవ్వకుండా, తిరిగి ఆ భూమిని రవికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఇద్దరి మధ్య భూవివాదం తలెత్తింది. ఈ భూమి తనదేనని చెప్పుకుంటూ రమేష్ దానిని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ విషయం తెలుసుకున్న చిర్రం రవి, "రమేష్‌ను హతమార్చితేనే భూమి తిరిగి తనకు వస్తుంది" అనే ఉద్దేశంతో, తన స్నేహితులు ఏర్దండి వెంకటేష్, అలా వంశీ లతో కలిసి పథకం రచించాడు. పథకం ప్రకారం తేదీ 19-09-2025 రాత్రి సుమారు 8 గంటల సమయంలో పెద్దూరు సబ్




స్టేషన్ సమీపంలో, కారు ఆపి అందులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్‌పై దాడి చేశారు. అలా వంశీ రమేష్ కాళ్లు పట్టుకోగా, చిర్రం రవి వెనుక సీట్లో కూర్చొని అతన్ని గట్టిగా పట్టుకున్నాడు. ఈ సమయంలో డ్రైవర్ సీట్లో ఉన్న ఏర్దండి వెంకటేష్, తన వద్ద ఉన్న కత్తితో రమేష్ గొంతు మరియు ఛాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశాడు. రమేష్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్న తరువాత, శవాన్ని కారులో తీసుకెళ్లి వేములవాడ నంది కమాన్ సమీపంలోని నందీశ్వర టౌన్‌షిప్ వెంచర్ వద్ద కారు వదిలిపెట్టి ముగ్గురూ పారి పోయారు. సిరిగిరి రమేష్ వద్ద చిర్రం రవి మధ్య వర్తిత్వం ద్వారా పలు ఫ్లాట్లు కూడా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. రమేష్ కొన్ని ఫ్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో ఆ వ్యవహారాల పైనా ఇరువురి మధ్య తీవ్ర విభేదాలు ఉన్నట్లు విచారణలో తేలింది. ఈ కేసులో ఇప్పటికే ఏర్దండి వెంకటేష్, అలా వంశీ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు, తాజాగా ప్రధాన నిందితుడు చిర్రం రవిని కూడా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. నేరస్తుల పట్టుబడటంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్ మరియు సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజకుమార్, పాష, గోపాల్ లను రివార్డుతో అధికారులు అభినందించారు.

# నార్సింగిలో గృహిణి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గండిపేట మండలం నార్సింగి ప్రాంతంలో గృహిణి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయలక్ష్మి ఆంజనేయులు దంపతులు నార్సింగిలోని కోకాపేట్ సబితా నగర్‌లో నివాసం ఉండేవారు. ఆంజనేయులు పని నిమిత్తం ఉదయం బయటకు వెళ్ళాడు పని ముగించుకొని రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా తన భార్య విజయలక్ష్మి ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన బంధువులను ఆశ్రయించిన ఆచూకీ లభించకపోవడంతో నార్సింగి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. విజయలక్ష్మి ఆచూకీ లభించిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి (9491039034) సంప్రదించాలని పోలీసులు తెలిపారు. విజయలక్ష్మి మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**– రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో ఊరేగింపు**

వేములవాడ, అక్టోబర్,11, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయ అధికారులు, అర్చకులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంఛనంగా ఆర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణ సేవలు ప్రారంభమయ్యాయి. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేద పండితులు, బ్రాహ్మణులు, పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో ప్రభుత్వం రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు





కల్పిస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20న రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 42 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ, 76 కోట్ల రూపాయలతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ విధూశేఖర భారతీ శృంగేరి పీఠాధిపతి వారి సూచనలు, అనుమతులు తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాజన్న ఆలయంలో జరుగుతున్న పనుల దృష్ట్యా స్వామివారి ఏకాంత సేవలు సజావుగా కొనసాగుతున్నాయని చెప్పారు. పార్వతీ పరమేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులను, క్షేత్రపాలకుడు అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను రాజన్న భక్తుల మధ్య పల్లకి సేవలో భీమేశ్వర ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు, ఆర్జిత సేవలు కల్పిస్తు న్నామని వివరించారు. రాజన్న భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని, లోకకళ్యాణం కలగాలని ఆకాంక్షిస్తూ వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు, భక్తులు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. రానున్న వందేళ్లలో కూడా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు పనుల్లో ప్రభుత్వ అధికారుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధూశేఖర భారతీ శర్మ స్వామీజీ వేములవాడకు విచ్చేసి రాజన్న ఆలయాన్ని దర్శించి పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. భక్తులందరూ స్వామిజీకి ఘనస్వాగతం పలుకుతూ పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు.

# బోథ్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా

**– కూడళ్లను పరిశీలించి సమస్యలు తెలుసుకొని**
**– రూ. 18 కోట్లతో సెంటర్ లైటింగ్ తో రోడ్లు మంజూరు**
**– రూ. 10 కోట్లతో బోథ్ పట్టణ సుందరీకరణ**
**– బోథ్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 11:-

బోథ్ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మాత్తుగా పర్యటించారు. ఈ సందర్భంగా బోథ్ పట్టణంలోని కూడళ్లను, వీధులను నాయకులతో మరియు ర్,బి మరియు పి ర్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీల్లో గల బీడీ కార్మికులు, స్థానికులతో ఎమ్మెల్యే ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ పట్టణాన్ని మోడల్ బోథ్‌గా తీర్చిదిద్దుతామని, అందుకొరకే





శనివారం రోజు పట్టణంలోని అన్ని కాలనిల్లో గల రోడ్లను స్వయంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. అనంతరం తక్షణమే క్యాంపు కార్యాలయంలో ర్,బి మరియు పిర్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. రూ.10 కోట్లతో స్వరలోనే రోడ్లు నిర్మిస్తామని, మరియు రూ. 18 కోట్లతో సెంటర్ లైటింగ్‌తో సుందరికరణ కొరకు సైతం పాటుపడతాం. అన్ని కూడళ్ళ రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, రానున్న రోజుల్లో కచ్చితంగా మోడల్ బోథ్‌గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. డిగ్రీ కాలేజి కొరకు సైతం ప్రభుత్వంతో కొట్లాడుతున్నాం, ఫైర్ స్టేషన్ కొరకు సైతం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని అన్నారు. ఎలక్షన్ల సమయంలోనే రాజకీయం, తర్వాత అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ర్, బి శాఖ డి ఈ అరవింద్, పి ర్ డి ఈ ధర్మేందర్, ఎఈ చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదవీ కాలం ముగిసినా చైర్మన్ హోదా పై మోజు వదలని పాండురంగారెడ్డి, మున్సిపల్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని ఆపద్ధర్మ చైర్మన్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి మాజీ చైర్మన్ వంత పాడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సాయి అంబిక కాలనీ హెచ్ఎండీఏ వెంచర్‌లో ఓ వ్యక్తి ఇంటి మెట్లను మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో కూల్చివేయించిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ సాయంతో మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి ఇలా నిర్దాక్షిణ్య చర్యలకు





పాల్పడటం ఖండించదగ్గదని తెలిపారు. ఏ హోదాలో పాండురంగారెడ్డి కమిషనర్ కార్యాలయంలో కూర్చుని బిల్డర్లతో, ఇళ్లు నిర్మించుకుంటున్న వారితో సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ వేతనాలు తీసుకుంటున్న కమిషనర్ జ్యోతి రెడ్డి ప్రైవేట్ వ్యక్తి కోసం పనిచేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో అనేక అక్రమ భవనాలు, కమర్షియల్ కట్టడాలు బహిరంగంగా వెలుస్తున్నా కమిషనర్ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శలు గుప్పించారు. కమిషనర్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశం పై కలెక్టర్ సహా ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తామన్నారు. లేని పక్షంలో మాజీ చైర్మన్ వల్ల ఇబ్బందులు పడిన బాధితులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# సులభ గణిత బోధన పద్ధతులను రూపొందించుకోవాలి

**– టీఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యేవిధంగా గణిత ఉపాధ్యాయులు బోధనా పద్ధతులు రూపొందించుకోవాలని తెలంగాణ గణిత ఫోరం (టీఎంఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ సూచించారు. టీఎంఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం శనివారం సిద్ధిపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరింగింది. తెలంగాణ గణిత ఫోరం సిద్దిపేట జిల్లా శాఖ సమావేశం జిల్లా అధ్యక్షుడు వంటేరు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులకూ, గణిత స్కూల్ అసిస్టెంట్





గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గణితంలో రాణించిన విద్యార్థి మిగిలిన అన్ని సబ్జెక్టులలో ప్రతిభ కనబరుస్తారని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గణితాన్ని సులభంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులను రూపొందించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్యాల అశోక్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అజయ్ కుమార్ రెడ్డి, సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి వెంకటేశ్వర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్, ఉపాధ్యక్షుడు పుల్లూరి శ్రీనివాస్, వివిధ మండలాల తెలంగాణ గణిత ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు జరపాలి

**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్**




సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర బీసీ నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం కోటా కేటాయిస్తూ విడుదల చేసిన జీ.ఓ 9ను రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే కారణంగా ప్రభుత్వం బాధ్యతను బిఆర్ఎస్‌పై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. బీసీల ఓటు బ్యాంకుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బలహీన వర్గాల గొంతు కోస్తోందని రవి గౌడ్ మండిపడ్డారు. జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్, బీజేపీలు ఇద్దరూ బీసీలను మోసం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల రిజర్వేషన్‌పై పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధి చూపి 42 శాతం రిజర్వేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని, ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. "బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని జాతీయ పార్టీలపై బీసీ బిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేశం, శివరాం, కాసర్ల శ్రీనివాస్, మొగిలి, పరుశరాములు, సంతోష్ కర్రే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకు టిఆర్ఎస్ వ్యతిరేకం కాదు

**– మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్**



కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లకు, బీఆర్ఎస్ ఎప్పుడు వ్యతిరేకించలేదని మాజీ ప్రభుత్వ విప్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. భిక్కనూరు మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన పల్లపు ముత్తయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి కుమారుడు శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. అనంతరం స్థానిక నాయకులతో సమావేశమై మాట్లాడారు. సీఎం రేవంత్ సర్కార్ పార్లమెంటులో బిల్లు పాస్ చేయించి ఎన్నికలకు వెళ్తే బాగుండేదన్నారు. అలా కాకుండా అసెంబ్లీలో చేసిన తీర్మానం ప్రకారం. గవర్నర్ ఆమోదం లేకుండా పాస్ చేసిన బిల్లు వల్ల హైకోర్టు బ్రేక్ వేసిందన్నారు. తొందర పడి తప్పు చేసిన ప్రభుత్వం బిల్లు పాస్ కాకుండా కోర్టులో ప్రతిపక్ష పార్టీలు కేసు వేయించాయని దుష్ప్రచారం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అందె మహేందర్ రెడ్డి, తునికి వేణు, సిద్ధ రాంరెడ్డి ఉన్నారు.

## ఘనంగా మేకల బాలకృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**– తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ సమక్షంలో కేక్ కట్ చేసిన యువకులు**



యాచారం అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక):-

యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామ బీజేపీ యువ నాయకులు మేకల బాలకృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలు తెలంగాణ భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులు, సన్నిహితులు, కుటుంబ సభ్యుల నడుమ పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టి బాణాసంచా కాల్చుతూ, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గ్రామస్థుల, స్థానిక కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలిపారు. మేకల బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు శాలువా తో సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో మొండిగౌరెల్లి గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రాల అందజేత




కామారెడ్డి, అక్టోబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనోజాగృతి సంస్థ ఆధ్వర్యంలో యూనిసెంట్ స్కూల్, హైదరాబాద్ లో లార్జెస్ట్ మాస్ సైకాలజికల్ ఫస్ట్ ఎయిడ్ సెషన్ ప్రపంచ రికార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రపంచ రికార్డు పత్రాన్ని ప్రపంచ రికార్డు యూనియన్ అధికారిని శ్రీమతి షరీఫా హనీఫ్ గారు అందచేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ ఇండూర్ పాస్ట్ ప్రెసిడెంట్ మరియు విష్వతేజాస్ ట్రైనింగ్స్ అండ్ కౌన్సిలింగ్ సర్వీసెస్ స్థాపకులు శ్రీహరి, సభ్యురాలు తేజస్వి, పాల్గొన్నారు. ఇంతకుముందు మనోజాగృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా శ్రీహరి పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు. మనోజాగృతి స్థాపకురాలు డా.గీతా చల్ల, ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీహరి తేజస్వి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రజల్లో సానుకూల ఆలోచనలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది కార్యక్రమంలో సూపర్వైజరి కాన్సిలర్స్, పీర్ కాన్సిలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సగరుల సంక్షేమానికి కృషి చేయాలి

**- ప్రణవ్ బాబును కోరిన సగర సంఘం నాయకులు**



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక)

సగరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్‌బాబును సగర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామ కుల సంఘం భవనానికి రూ.5లక్షలు మంజూరు చేయించినందుకు శాలువా కప్పి, పూల మొక్క అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, కొత్తపల్లి, శ్రీరాములపేట, వల్బాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలల్లో సగర సంఘం భవనాలకు భూమి కేటాయించడంతో పాటు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు, సగర సంఘం నాయకుడు కొల్లూరి కిరణ్ సగర, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి రాజయ్య సగర, సగర సంఘం నాయకులు కుర్మిండ్ల సుఖేష్ సగర, బొడిపెల్లి కుమార్ సగర, గుంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో దెబ్బతిన్న రహదారి పునరుద్ధరణకు ముందడుగు

కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మొన్నటివరకు కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలో బొగ్గు గుడిసె నుండి నిజాం సాగర్ వచ్చే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతింది. వర్షాల ప్రభావంతో రహదారి మొత్తం గుంతలతో నిండిపోయి, రెండు చక్రాల వాహనాలే కాకుండా ఆటోలు, కార్లు కూడా ప్రయాణించడానికి ఇబ్బందిగా మారింది. రాకపోకలు దాదాపు నిలిచిపోయే స్థితికి చేరడంతో ప్రజలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిగణనలోకి తీసుకున్న నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ స్వయంగా రహదారి పరిస్థితిని పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దగ్గరగా గమనించి మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకొని, తాత్కాలికంగా రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభించి, త్వరలో శాశ్వత మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. స్థానిక ప్రజలు ఏలే మల్లికార్జున్ చొరవకు అభినందనలు తెలుపుతూ మా సమస్యను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవడం నిజంగా అభినందనీయంఅని పేర్కొన్నారు.

# గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ 50 ఏళ్ల పూర్తి చేసిన స్వర్ణోత్సవ ఉత్సవ సంబరాలు

**- ఎస్టీ జోసెఫ్ సిసిఆర్ విద్యాలయం కోదాడ**

కోదాడ : అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక )





పాఠశాల ఆవిర్భావం నాటినుండి నేటి వరకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థులను తీర్చి దిద్దుతున్న విద్యా సంస్థ సేంట్ జోసఫ్ సిసిఆర్ అని బిషప్ ధమన్ కుమార్ అన్నారు. శనివారం కోదాడ సిసిఆర్ విద్యా నిలయంలో పాఠశాల స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోనే వినయం, క్రమశిక్షణ అలవడుతాయని సిసిఆర్ ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో కూడిన విద్యను గత 50 ఏళ్లుగా విద్యార్థులకు బోధించారన్నారు. ఏసుప్రభు బోధనలు ప్రేమా, శాంతి, కరుణా, జాలి, దయ పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆనాటి పూర్వ విద్యార్థులు చేరుకోవడానికి ప్రధాన భూమిక అన్నారు. ఎంతోమంది త్యాగమూర్తుల సేవల ఫలితంగానే దిగ్విజయంగా ఈ పాఠశాల నేటి వరకు కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో సిసిఆర్ పాఠశాల సఫలీకృతమైందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పాఠశాల తల్లిదండ్రుల అభిమానాన్ని పొందిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆన్ జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో గత 50 ఏళ్ల నుండి వేలాదిమంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. సంస్థ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉన్నత ప్రమాణాలు,విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పాఠశాలలో అమలు చేస్తున్నామని అన్నారు. పాఠశాల నివేదికను సమర్పించారు. స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సుపీరియర్ జనరల్ జపమాల వట్టే, ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శేరీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

**-ఈశ్వర్ మందిర్ దగ్గర ఏడు ఇళ్ళు తొలగింపులో సమస్య**

**-డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామంటే వారు ఒప్పుకోవడం లేదు..**

**-కల్వర్టులతో సహా దాదాపుగా కందకం రోడ్డు పొడవు 2.5 కిలోమీటర్లు పూర్తయింది**

సదాశివపేట, అక్టోబర్ 11,(తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణంలోని కందకం రోడ్డుకు 20 కోట్లు 2014లో జగ్గారెడ్డి తీసుకురావడం జరిగింది. కందకం రోడ్డు పనులు సగంలో నిలిపి వేయడం పై జగ్గారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. కందకం రోడ్ పై ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల, జగ్గారెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కందకం రోడ్ 2014 జనవరిలో ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయితే, ఇప్పటి వరకూ ఎందుకు పూర్తి చేయలేక పోయారని అధికారులను ప్రశ్నించిన జగ్గారెడ్డి. 2014 లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కందకం రోడ్డు కోసం 20 కోట్లు తెస్తే ఇంకా 5 కోట్లు పనులు ఈ 11 ఏళ్లలో పూర్తి చేయలేక పోయారు. 11 ఏళ్ల తర్వాత మళ్లీ నేనే ఇప్పుడు రివ్యూ చేయాల్సి వస్తుందంటే సదాశివ పేట ప్రజలు ఆలోచించాలి అని తెలిపారు. ఇప్పుడు మా ప్రభుత్వం ఉంది, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నా మాట వింటారు, నిధులు తెచ్చే అవకాశం ఉంది కాబట్టి నేను మళ్ళీ కందకం రోడ్ పై రివ్యూ చేస్తున్న, ఎనిమిది మంది నిర్వాసితులకు ఒక్కొక్కరికి 150 గజాల స్థలం,స్లాబ్ ఉన్నవారికి 15 లక్ష లు, రేకులు ఉన్నవారికి 10 లక్షల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.రోడ్ వెడల్పు లో జాతీయ రహదారి అనుకుని బస్టాండ్ ఎదురుగా ఉన్న షాప్ లు తొలగించాలని, కోర్టు కేసు ఉందని జగ్గారెడ్డి కి అధికారులు వివరించారు.అలాగే అవసరం ఉన్న రోడ్ల వద్ద జంక్షన్ లు ఏర్పాటు కు ప్రతిపాదన సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కందకం రోడ్డు మొత్తం పూర్తయితే పట్టణం రూపు రేఖలు మారిపోతాయని, డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో ఒక నెక్లెస్ రోడ్‌గా మారిపోతుంది. కందకం రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్త అని తెలిపారు. ఈ సమావేశంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శరత్, చిరంజీవి, తుల్జారాం, బిట్ల ప్రేమ్ కుమార్,తుకారం తదితరులు పాల్గొన్నారు.

# బీడీ మార్కెట్ ను మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

తెలంగాణ దినపత్రిక: అక్టోబర్ 11.



బోధన్ పట్టణంలో శనివారం నాడు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ ) జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ ఆధ్వర్యంలో . బీడీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బి. మల్లేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో రెండున్నర లక్షల మంది, తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది, దేశవ్యాప్తంగా 60 లక్షల మంది బీడీ కార్మికులు 40 లక్షల మంది పొగాకు పండించే రైతులు, 50 లక్షల మంది తునికాకు తెంపే కార్మికులు మొత్తం కోటిన్నర మంది బీడీ పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్నారని, అన్నారు. కేంద్రంలో మోదీ నాయకత్వంలోని బీ జే పీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కోటిన్నర మందికి ఉపాధిని కల్పిస్తున్న బీడీ మార్కెట్ ను మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పజెప్పే పెద్ద కుట్రను చేస్తున్నదని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ ) నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ మండిపడ్డారు.అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీడీలు త్రాగడం మూలంగా క్యాన్సర్ వస్తుందని బీడీ కట్టలపై పుర్రె, ఎముకల గుర్తులను ముద్రించాలంటూ ఇంకా అనేక ఆంక్షలు విధించడం మూలంగా,కోప్టా చట్టాన్ని తీసుక రావడం మూలంగా బీడీల మార్కెట్ తగ్గుతున్నందున బీడీలు చేసే కార్మికులకు సగం పని మాత్రమే దొరుకు తున్నందున వారి కుటుంబాలు గడవడం కష్టమ వుతుందని అర్ధాకలితో అల్మటిస్తున్నారని బి. మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ కార్మికులకు ఎలాంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను చూపించ కుండానే బీడీ మార్కెట్ ను బడా బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలు చేస్తున్నారని బి మల్లేష్ తీవ్రంగా విమర్శించారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఉపాధిని కల్పిస్తున్న పరిశ్రమ బీడీ పరిశ్రమ నేనని ప్రభుత్వం నుండి నయా పైసా పెట్టుబడి లేకుండా ప్రభుత్వానికే ఆదాయాన్ని కల్పిస్తున్నటువంటి పరిశ్రమలోని కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధిని చూపించకుండా అందులో పని చేసే కార్మికులు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బి.మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రాములు, కవిత,రూప, అనిత, నాగరాణి, సావిత్ర,కవితా, సురేఖ, భాగ్యలక్ష్మి, భానూబీ, శశిరేఖ, అలేఖ్య, జ్యోతి మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 11 అక్టోబర్ ( తెలంగాణ పత్రిక )




స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవస రమని తెలిపారు.బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిం చడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయ స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా, కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య, సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఎస్ ఎస్ ఫిష్ మర్చంట్ ప్రారంభం

- నాణ్యమైన చేపలను కస్టమర్లకు అందించాలి...
- కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్....

హుజురాబాద్ అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలో లైవ్ ఫిష్ మర్చంట్ ను ప్రారంభించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సురేష్ అనే యువకుడు పట్టణ ప్రజలకు నాణ్యమైన చేపలను సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఎస్ ఎస్ ఫిష్ మర్చంట్ ను ఏర్పాటు చేయగా దానిని పింగళి రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన చేపలను అందించాలని ఏర్పాటుచేసిన ఎస్ఎస్ ఫిష్ మర్చంట్



ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. జమ్మికుంటలో ప్రజలకు అందుబాటులో చికెన్ మటన్ షాపులు అందుబాటులో ఉన్నాయని ప్రకృతి సిద్ధంగా లభించే చేపల మార్కెట్ ఉన్నప్పటికీ లైవ్ చేపలను ప్రజలకు అందించాలని యువకుడు సురేష్ ఏర్పాటు చేసుకున్న ఈ షాపు మంచి పేరు తెచ్చుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన చేపలను విక్రయించాలని లాభం తక్కువ ఉన్నప్పటికీ నాణ్యమైనవి ప్రజలకు అందిస్తే త్వరగా షాప్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం షాపు యజమాని సురేష్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలో మొట్ట మొదటిసారిగా లైవ్ ఫిష్ మర్చంట్ ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన చేపలను విక్రయిస్తూ వారికి అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచుతామని పేర్కొన్నారు. వివాహాది శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ఆర్డర్ ఇస్తే చేపలను మంచిగా డ్రెస్సింగ్ చేసి పంపిస్తామని అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# జిల్లా స్థాయికి వాలీబాల్ క్రీడాకారుల సెలక్షన్

కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర జిల్లా పరిషత్ బాలికల పాఠశాల చెందిన విద్యార్థులతో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల పోటీలకు ఒక జట్టును శనివారం ఎంపిక చేయడం జరిగింది ఉపాధ్యాయులు పెద్దల సమక్షంలో క్రీడాకారులను ఎంపిక చేసి వారిని ప్రోత్సహించడం జరిగిందిఈ కార్యక్రమానికి అర్చరి అధ్యక్షులు తిరుమల గౌడ్ సభకు అధ్యక్షత వహించిన బాపిరెడ్డి సార్ ఈ కార్యక్రమము ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి మోర్య నిర్వహించడం జరిగింది. ఈ రోజు



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దోమకొండ జోనల్ లెవెల్ బివిపేట్, బిక్నూర్, దోమకొండ 14 మరియు 17 సంవత్సరాల బాలబాలికలకు వాలీబాల్ సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర , బాలికల కు దోమకొండలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాయి మౌర్య ఫిజికల్ డైరెక్టర్, నరసింహారెడ్డి ఫిజికల్ డైరెక్టర్, డాక్టర్ కె.పి అనిల్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు,ఫిజికల్ డైరెక్టర్ నరేందర్, దోమకొండ బాయ్స్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బాపురెడ్డి బాలకిషన్ నర్సింలు స్కూల్ అసిస్టెంట్ పాల్గొని క్రీడలునిర్వహించడం జరిగింది. అడగకముందే తన కు తానుగా క్రీడాకారులకు మెడల్స్ దాత ఆర్చరీ జిల్లా అధ్యక్షులు తిరుమల్ గౌడ్ కి ప్రత్యేక క్రీడాభి వందనములు

## బోధన్ బి ఆర్ఎస్ పార్టీమాజీ ఎమ్మెల్యే షకీల్ తన నివాసంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది

తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 11.

నిజాంబాద్ జిల్లా బోధన్ బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ తన నివాసంలో ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం లో చుట్టుపక్కల గ్రామాల నుండి బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి బి ఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అలాగే గతంలో మా పార్టీ లో పది సంవత్సరాలు పనిచేసిన నేను ఏ ఒక్కరోజు కూడా వేరే పార్టీల గురించి మాట్లాడలేదు కానీ ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజలు తమ సమస్య గురించి చెప్పుకోవడానికి వస్తే కనీసం ఎమ్మెల్యే గారిని కలవ నీయడం లేదు తమ కార్యకర్తలు బోధనలో గత బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసింది ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేసింది కానీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి పార్టీ కార్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని అయినా ఎమ్మెల్యే గారికి కోరడమైనది సుదర్శన్ రెడ్డి గారికి ముఖ్యంగా ఒక విషయం చెప్పదలుచుకు న్నాను అని మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్నారు అయ్యా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన రెడ్డి మీరు అనుభ వజ్ఞులు మన బోధనలో మంచి పేరు ఉన్నవారు మీడియా మిత్రులకు ఇల్లు కట్టు కొనేవారికి ఆగి పోయిన బిల్లులు ఏవైతే ఉన్నాయో అవి వెంటనే చెల్లించండి మరియు ప్రస్తుతం పని చేస్తున్న మీడియా





మిత్రులకు ఇళ్లస్థలాలు ఇవ్వండి. మీడియాలో పని చేసేవారు చాలా గరీబ్ వాళ్ళు ఉన్నారు వారికి కూడా సహాయం చేయండి. మీరు మీ పార్టీ కార్యకర్తలు మీకు తెలియకుండా ఇసుక క్వారీల వద్ద మామూలు వసూలు చేస్తున్నారు లారీలకు ఇంత అమౌంట్ ట ట్టర్లకు ఇంత మరియు ట్రాలీ ఆటోలకు ఇంత అమౌంట్ అని వసూలు చేస్తున్నారని తెలిసింది ఈ పద్ధతి మంచిది కాదు ఇప్పటికే భారీ వర్షాలు పడి పంట నష్టపోయిన రైతులకు అష్టపరిహారం. 35వేల రూపాయలు చెల్లించండి రైతుల బాధను అర్థం చేసుకోండి ప్రజలు తమ సమస్యను చెప్పుకోవడానికి వస్తే ఒక్కొక్కరికి 25000 ఇస్తే సార్ ని కలవని ఇస్తామంటున్నారు దయచేసి మీరు మీ కార్యకర్తలకు చెప్పండి మన పార్టీ ప్రజల కోసం ఉన్నదని పనిచేస్తుందని బోధనలో పోలీసుల జలుబు బాగా నడుస్తుందని ఇసుక మాఫియాలో బోధన్ నెంబర్ వన్గా ఉన్నదని వినిపి స్తుంది మంజీరా లో ఇసుక అనేది లేకుండా చేశారు. పంట నష్టపోయిన రైతులు వారి యొక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హున్నా మందర్న హంగర్గా గ్రామాల ప్రజలు నిరాశతో ఉన్నారు మరియు అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిరుద్యోగ భృతి రైతు రైతు ఆటో కార్మికుల 12 వేల రూపాయలు విద్యా భరోసా కార్డు బాకీ నిరుద్యోగులకు రెండు లక్షల బాకీ రైతు కూలీలకు ఉపాధి హామీ బాకీ మహిళలకు 2500. హామీ బాకీ విద్యార్థినిలకు స్కూటీ బాకీ దివ్యాంగులకు పెన్షన్ బాకీ ఫీజు రియంబర్స్మెంట్ బాకీ ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డు 22 నెలల పాలనలో. ఇది తెలంగాణ ప్రజలకు చెల్లించాల్సిన బాకీ కార్డు తక్షణమే ఈ బాకీ చెల్లించాలి ప్రజలను ఆదుకోవాలి లేనియెడల మీ పార్టీకి భవిష్యత్తు ఉండదు అని మాజీ ఎమ్మెల్యే మమ్మద్ షకీల్ ప్రెస్ మీట్ లో మాట్లాడడం జరిగింది.

# పోలీస్ అధికారులతో ఎస్పీ నరసింహ ఐపీఎస్ సమీక్ష

- కేసుల దర్యాప్తులో నైపుణ్యం ప్రణాళికతో ముందుకు
- ప్రజల మద్దతుతో ఆధునిక పోలీసింగ్
- ఎవరైనా వ్యక్తులు ప్రజలను ఇబ్బందులు పెట్టిన, దౌర్జన్యాలకు పాల్పడ్డ కఠిన చర్యలు తప్పవు

సూర్యాపేట : అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక )

దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం పోలీసు సిబ్బంది సంక్షేమం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటు లో ఉండడం రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై నిఘా సాంకేతిక సద్వినియోగం పోలీసు లక్ష్యాలు ఉద్దేశ్యం అంశాలపై శనివారం డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్థాయి అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ సమీక్ష నిర్వహిం చారు. ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసులను నిర్వహించగలం అని ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీసు విభాగం ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన నైపుణ్యంతో కూడిన పారదర్శకమైన పోలీస్ సేవలను అందించ డానికి కృతజ్ఞత ఉన్నది అని దీనిలో భాగంగానే రాష్ట్ర పోలీస్ శాఖ అత్యాధునికమైన సాంకేతికని కలిగి ఉన్నది అని ఎస్పీ తెలిపారు. క్షేత్రస్థాయిలో పోలీసు విధులను ఇన్స్పెక్టర్లు, డిఎస్పీలు నిశిత పర్యవేక్షణ చేస్తేనే ఆధునిక పోలీసింగ్ విజయవంతంగా



ముందుకు వెళుతుందని సాంకేతి కమైన సేవలను విస్తృతపరచవచ్చు అని తెలిపారు. ఇందుకోసం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం, పోలీస్ స్టేషన్లో కిందిస్థాయి సిబ్బంది నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం చూస్తూనే విధులు నిర్వహణలో పటిష్టంగా పనిచేసేలా కృషి చేయాలని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల రక్షణలో భద్రతలో బాధ్యతగా ఉండాలని ప్రతి ఫిర్యాదుదారునికి నమ్మకం కలిగించేలా పారదర్శకం గా సేవలు అందించాలని సూచించారు. ప్రజలను ఎవరైనా వ్యక్తులు దౌర్జన్యంతో బెదిరింపులకు గురిచేసిన ఇబ్బందులు కలిగించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిం చారు, రౌడీ షీటర్స్ ట్రబుల్ మందసపై జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టనిగా ఉంచామని వారి యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు డిజిటల్ జియో ట్యాగింగ్కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తున్నా మని తెలిపారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యం సాధించాలని ప్రతి కేసును త్వరితగతిన చేదించాలని సూచించారు. ప్రజల భద్రత విషయంలో సీసీ కెమెరాలు అత్యంత ప్రామాణికమైనవని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి అని జిల్లాలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం నేను సైతం కమ్యూనిటీ కార్యక్రమాలను సద్వి నియోగం చేసు కోవాలని సూచించారు, సమాజంలో అత్యంత తీవ్రమైన ప్రమాదకరంగా ఉన్న గంజాయిని క్షేత్ర స్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు, రోడ్డు భద్రతా చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు, విధులు చేస్తున్న ప్రదేశంలోనే అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడు ప్రజలకు సేవలు అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్న కుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వర రావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు మరియు ఐటి టెక్నాలజీ ఆర్ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది ఉన్నారు.

## కొట్టే అన్నమ్మకు నివాళులు అర్పించిన మాల మహానాడు జిల్లా నాయకులు



అక్టోబర్ 11. కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా మాల మహానాడు, అంబేద్కర్ సంఘ,ఉద్యోగుల సంఘం, నాయకులు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో మాల సోదరులు కొట్టే అన్నమ్మ జ్ఞాపకార్థము వారి కుటుంబం, కుమారులు కొట్టే రాజశేఖర్ ఆహ్వానం మేరకు వెళ్లి నివాళులుఅర్పించి కుటుంబాన్ని పరామర్శించి, గ్రామస్తులు కార్యక్రమానికి చేసిన పలు గ్రామాల మాల నాయకులను కలుసుకొని మాలలు ఐక్యంగా ఉండాలని ఏ చిన్న సమస్యలు ఎదురైన ఐక్యంగా ఎదుర్కోవాలని అన్ని పార్టీలు అన్ని కు లాలు మాలలపై కక్ష తో మనకి రావలసిన హక్కులకు రాజ్యాంగం అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్లు కూడా దక్కకుండా చేశారని కావున రాబోయే రోజుల్లో మనం ఈ సమాజంపై గట్టి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం, లింగాల రవికుమార్, ముత్తమాల ప్రసాద్, కామా ప్రభాకర్, టీచర్ మిల్కీ, కొట్టే విజయ్, లింగాల డేవిడ్ ఫోటోగ్రాఫర్, లింగాల లూకా, సిహెచ్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు విప్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని నూతన వస్త్రాలను అందజేశారు..

## ఈటెల ను విమర్శిస్తే సహించేది లేదు

- బిజెపి నాయకుడు రాచపల్లి వెంకటేష్...



హుజురాబాద్ అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక)

జనం కోసం పనిచేసే నాయకుడు ఈటెల రాజేందర్ అని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాది ంచుకున్న ఉద్యమ నేత ఈటలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ అన్నారు. ఈటల రాజేందర్ రియల్ హీరో అని రీల్స్ చేస్తూ జీవించే వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, 25 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన మచ్చలేని నాయకుడు ఈటల రాజేందర్ అని అలాంటి వ్యక్తిని ఓట్లు వేయకుంటే చస్తానని బెదిరించి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉన్నాయని వెంకటేష్ మండిపడ్డారు. ఈటెల రాజేందర్ నియోజక వర్గానికి వస్తే ఎమ్మెల్యే కు వణుకు పుడుతుందని ఈటల కు జనంలో వస్తున్న స్పందన చూస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు కనీసం డిపాజిట్లు కూడా వస్తాయో లేవనివారు భయపడుతున్నారని వెంకటేష్ అన్నారు. జనహృదయ నేతగా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఈటల చేసిన సేవలను ఇప్పటికి నియోజకవర్గ ప్రజలు తలుచుకుంటున్నారని మళ్ళీ ఆయనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈటెల రాజేందర్ లాంటి వ్యక్తిని విమర్శిస్తే నియోజకవర్గంలో ఏ నాయకుడిని తిరగనియ్యమని వెంకటేష్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించే విధంగా ఈటెల రాజేందర్ పనిచేస్తున్నారని ఆయన ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకుంటాడని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనవసరంగా ఈటలను విమర్శిస్తే ఎవరిని వదిలి పెట్టమని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డికి మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు రామసహాయం సురేందర్ రెడ్డి 94వ జన్మదినాన్ని శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిపొంగులేటి పూల బోకే అందజేసి సురేందర్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రశంసించారు. ఆయన దీర్ఘాయుష్మాన్ కావాలని, ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

– గూడూరు మాజీ జెడ్పిటిసి కొడిదెల సంజయ్ కుమార్ కు పితృవియోగం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, మాజీ జడ్పిటిసి సభ్యులు కోడిదల సంజయ్ కుమార్ తండ్రి, కోడిదల రాములు ఇటీవల అనారోగ్యం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, కొడిదల రాములు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, సీనియర్ నాయకులు లింగాల యాదవ రెడ్డి తో పాటుగా, అర్రెం వీరస్వామి, పూజారి శంకర్, చీకటి శ్రీను, గుగులోత్ బాలు, భాస్కర్, శక్రు, హనుమ, బాలు తదితరులు ఉన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొన్న సుదర్శన ప్రసాద్ తివారీ



మంగపేట, అక్టోబర్ 11( తెలంగాణ పత్రిక ):

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ సెల్ అధ్యక్షుడు సుదర్శన ప్రసాద్ తివారీ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశం అగ్ర స్థానం ఉండాలని బీహార్ శాసనసభ ఎన్నికలలో బిజెపి ఘనవిజయం సాధించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు శ్రీ రాంచందర్ రావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎన్నికలో ఘనవిజయం సాధించాలని ప్రార్థించారు. వారి వెంట బిజెపి ములుగు జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో సీజేఐ దాడికి నిరసనగా బంద్ విజయవంతం

– జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 11





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో సిజెఐ దాడికి నిరసనగా గంభీరావు పేట మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ విజయవంతంగా కొనసాగింది అనంతరం మాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని నివసిస్తూ గంభీరావుపేట బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. దుకాణదారులు, వ్యాపారులు, కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ప్రజాస్వామ్య దేశంలో దేనికైనా వాక్ స్వాతంత్రం ఉందని, భారత ప్రజాస్వామ్య ప్రతీకకు ప్రతిరూపమైన న్యాయస్థానంలోనే ప్రధాన్యమూర్తికి రక్షణ లేకుండా పోతే ఎలా గత 80 సంవత్సరాలు గా దళిత సమాజం ఎన్నో అవమానాలను ఓర్చుకొని ఎన్నో దాడులకు గురైన కానీ ఎన్నడూ ప్రతి దాడులకు దిగలేదని, అలాంటిది ఒక దళిత ప్రధాన న్యాయమూర్తి పైకు అగ్రకుల లాయరు దాడి చేయడం హేయమైన చర్య అని ఇది ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని, ఈ సందర్భంగా ఈ దాడిని ఖండిస్తున్నాం రాబోయే కాలంలో అనగారిన వర్గం బలమైన భావజాలంతో ముందుకు వెళ్లి, బహుజన జాతి బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి హక్కులు తెలుసుకున్నట్లయితే ఇలాంటి దాడులను ఎదుర్కొని ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ఈరోజు నిరసన కార్యక్రమానికి సహకరించిన దళిత జై భీములు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ ఎగదండి స్వామి మల్యాల రాజ్వీర్ ఏడ బోయిన రాజు మండల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు బార ధనరాజ్ బండమీది దేవయ్య శనిగారపు నరేష్ వర్మ టేకుమల్ల రాజు టేకుమల్ల చక్రధర్ తోడేటి సుదర్శన్ నల్ల శ్రీధర్ దారా శివకుమార్ జీడి వంశీ కడారి సందీప్ కలట్ల శ్రీనివాస్ దాసరి చంద్రం ఎగదండి రామస్వామి ఇక్బాల్ బాయి బిస్క సతీష్ టేకుమల రాజనర్స్ ఎగదండి అర్జున్ బండ రాజు ఎగదండి రవి మేడిపల్లి సతీష్ కలట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు రిటైర్మెంట్ అయినా తర్వాత పిఎఫ్ పెన్షన్ 7500 అందించాలి

– సి ఐ టీ యు బీడీ వర్కర్స్ సిగార్స యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రమేష్ ,చంద్ర శ్రీరాముల

సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక



బీడీ కార్మికురాలు రిటైర్మెంట్ అయిన తర్వాత ఇవ్వాల్సిన పిఎఫ్ కేంద్ర బిజెపి ప్రభుత్వం అతి తక్కువగా 500,600,800,1000లు గా రూపాయలుగా ఇవ్వడం జరుగుతోందని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సి ఐ టీ యు బీడీ వర్కర్స్ సిగార్స యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర శ్రీరాముల అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర శ్రీరాముల మాట్లాడుతూ ప్రతి బీడీ కార్మికులు రెక్కలే ఆస్తులుగా చేసుకొని శ్రమిస్తూ వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని అన్నారు. అనారోగ్యాలు బారిన పడుతూ ఒత్తిడిలకు గురవుతున్న కుటుంబాన్ని పోషించుకోవడానికి బీడీ కార్మికురాలుగా శ్రమిస్తూ జీవితం కొనసాగిస్తూ ఉన్నారని అన్నారు. బీడీ కార్మికులకి రిటైర్మెంట్ అయిన తర్వాత పిఎఫ్ పెన్షన్ ద్వారానే వాళ్లు జీవితాన్ని గడుపుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఎవరైతే అర్హులైన రిటైర్మెంట్ అయిన బీడీ కార్మికులకి నెలకు.7500 రూపాయలు పి ఎఫ్ పెన్షన్‌గా బీజేపీ ప్రభుత్వాం తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత ఉంటుంది అని అన్నారు. కార్మికుల యొక్క పిఎఫ్ డబ్బులు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు మరియు కార్మికులకు ఆరోగ్యానికి సంబంధించిన ఈ ఎస్ ఐ హాస్పిటల్ కూడా పక్కన పెట్టేశారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీడీ కార్మికుల గురించి ఈఎస్ఐ హాస్పిటల్ గురించి ఎక్కడ కూడా మాట్లాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికుల పరిస్థితులు అత్యంత దీన పరిస్థితిలో ఉన్నప్పటికీ,వాళ్ల కష్టాన్ని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. పెన్షన్ అందించని పక్షాన కార్మికులందరినీ పూర్తి స్థాయిలో పోరాటానికి సన్నద్ధం చేసి, హక్కును సాధించేవరకు ఉద్యమం చేస్తామని అన్నారు.

## బీసీ రిజర్వేషన్‌లు ఆపటంలో అసలైన ముద్దాయి బిజెపి

– సుప్రీంకోర్టు కు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధం
– మీడియా చిట్ చాట్ లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, తెలంగాణ పత్రిక



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నిజామాబాద్‌లో ప్రకటించారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అక్కడ వెసులు బాటు దొరుకుతుందని ఆశిస్తున్నామన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో చిట్ చాట్‌లో చాలా విషయాలు పంచుకున్నారు. రిజర్వేషన్ లు ఆపటంలో అసలైన ముద్దాయి బిజెపి అని, బీజేపీ, బి అర్ ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని, బీసీల ఉసురు తగులుతుందన్నారు.. బిసి రిజర్వేషన్ పై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోడీ బిసి ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు బిసి రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదని ప్రశ్నించారు.. బనక చర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారు. బి ఆర్ ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారన్నారు. రాయల సీమను రతనాల సీమ చేస్తా అన్నది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చాక అడ్డుకునేందుకు పిర్యాదు చేసింది మేమే అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన ఒక్క నీటి చుక్కను వదులుకోమన్నారు. మంత్రుల మధ్య విభేదాలు అన్ని సర్దుబాటు చేసుకుంటామని, ఆర్ ఓబి నిర్మాణాలకోసం కేంద్రం నుండి నిధులు రావాల్సి ఉందని అన్నారు. కేంద్రం నిధులు రాకపోవటం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. జిల్లా అద్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు నగేష్ రెడ్డి, నరాల రత్నాకర్ ఇందులో పాల్గొన్నారు.

## రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి

– నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
– పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





“రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించడం. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి గువ్వలగూడెం వరకు రూ.2.60 కోట్లు అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా తగ్గనీయకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డూ ఇవ్వని పరిస్థితిని మార్చి... ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదమే ప్రభుత్వానికి బలం కావాల న్నారు. పాలిచ్చే గేదె లాంటి ఈ ప్రభుత్వం ప్రజల దీవెనలతో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బీడీ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**

**కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**





బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో ప్రారంభించిన బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 8 లక్షల మంది బీడీ కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల బహుజన శ్రామిక వర్గం అనేక త్యాగాల పునాదులపై నిర్మితమైన కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నలుగరు పార్లమెంట్ సభ్యులున్న బిజెపి ఎంపిలు ఏనాడు బీడీ కార్మికుల సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావించిన పరిస్థితి లేదన్నారు. బహుజన యుద్ధ" నౌక ఏపురి సోమన్న బహుజన కళాకారుల బృందం చే విప్లవ పాటలు కార్మికులను ఉత్తేజపరిచారు. బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ధి రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 124 సంవత్సరాల క్రితం ఏర్పడిన బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు కనీస అవసరాలు తీర్చు కోవడానికి అనేక ఆర్థిక ఇబ్బందులతో అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. బీడీ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్న బీడీ యాజమాన్యాలు మాత్రం లక్షల కోట్ల రూపాయలు సంపాదించి సర్వసంపదలను అనుభవిస్తుంటే కార్మికులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, బియ్యం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా కవి రచయిత్రి "జూపాక సుభద్ర" మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లక్షలాది మంది బహుజన శ్రామిక మహిళాలోకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిచ్చి ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రజా కవి రచయిత జయ రాజ్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా కోసం బహుళజన బీడీ కార్మిక సంఘం ఉద్యమించడాన్ని అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్క్సిజం అంబేద్కరిజం ఆలోచన విధానంతో పని చేస్తున్న బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయు లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ఎల్లయ్య, బి,జగదిష్, రాష్ట్ర, సహాయ కార్యదర్శి, శ్రీహరి, రాజు, సుజాత, సిరిసిల్ల ,రాజు, రవి, నర్సిములు, గంగామణీ, పోశని, అరుణ ,స్వప్న, బీడీ టేకెదర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, శ్రీ నివాస్, మరుతి, ప్రభాకర్, బిడియస్ ఎఫ్, రాష్ట్ర నాయకులు, వడ్ల సాయి కృష్ణ, అనంద్ ,ప్రవిణ్, సంజయ్, ప్రసాద్,రవీందర్ రెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, నిర్మల్, జగిత్యాల, ఆదిలాబాద్, తదితర జిల్లా నుండి బారీ ,కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా బహుళజన బీడీ కార్మిక సంఘం నాయకత్వం పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం ఉజ్వల భవిష్యత్‌కు మార్గం

**రాయికల్ అక్టోబర్ 11(తెలంగాణ ప్రతిక):**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విజ్ఞం హై స్కూల్‌లో శనివారం రోజు రోబో చాంప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లానిటోరియం షో ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అంతరిక్షంలో గల వాతావరణం,గ్రహాలు, నక్షత్రాలు, చంద్రుడి మీద ఉండే వాతావరణం, ఉపగ్రహాల ప్రయోగం, సముద్రం లోపల నివసించే జీవులు, సముద్ర గర్భంలో ఖనిజాలు, శిలాజాలు,నీటి యొక్క అలజడుల గురించి ఈ షో ద్వారా పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ నిజమైన అనుభూతిని పొందామని, తరగతిలో పాఠాలు వినడంతో పోలిస్తే ఎంతో పరిజ్ఞానం పొందగలి గామని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం తో ప్రపంచం రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతుందని,దానితో పోటీ పడాలంటే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని, తద్వారా విద్యార్థుల ఆలోచన విధానం, పరిధి పెరుగుతుందని, భవిష్యత్ రోజుల్లో నూతన ఆవిష్కరణలకు పాఠశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు పునాది అని అన్నారు. సాంకేతికతను చెడు కోసం కాకుండా, మంచి పనులకు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పాడి రైతులను నిండాముంచుతున్న మదర్ డైరీ పాలక వర్గం

**- 4 నెలలుగా 8 బిల్లులను ఆపడంలో అంతైర్యం ఏమిటి.**

**- ఆలేరు పాల సెంటర్ ముందు అఖిల భారత రైతు.కూలీ సంఘం ధర్నా**

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



కరువు కాలంలో, పశుగ్రాసం లేని కష్ట కాలంలో కూడా గ్రామీణ ప్రాంతాలలో రైతులు పాడిమీదనే ఆధారపడి తమ అవసరాలను తీర్చుకున్నారని, అలాంటి పాడి రైతులను నేడు మదర్ డైరీ పాలక వర్గం వరుసగా నాలుగు నెలల నుండి 8 పాల బిల్లులను చెల్లించకుండా నిండా ముంచుతుందని, మదర్ డైరీలో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, చైర్ మేన్, పాలక వర్గం లోని కొంత మంది లక్షల అవినీతికి పడుతు న్నారని ఫలితంగా మదర్ డైరీ లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నదని,చివరికి సంస్థ ఆస్తులను అమ్మే స్థితికి వచ్చారని అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్ష పతి, జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్యలు విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)ఆధ్వర్యంలో ఆలేరు పాల సెంటర్ ముందు ధర్నా నిర్వహించారు.మదర్ డైరీ పాల రైతులకు వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, మదర్ డైరీలో అవినీతి అక్రమాలను అరికట్టాలని, మదర్ డైరీ ని రక్షించాలని,మదర్ డైరీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ గా జీతాలు చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాల సెంటర్ మేనేజర్ కు సమస్యల తో కూడిన మెమొరాండం ను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, కొలను పాక, ఇక్కుర్తి పాల సంఘం ఛైర్మెన్ లు మామిడాల సోమయ్య, చిర బోయిన రాజయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, మారుజోడు సిద్దేశ్వర్, ఇక్కిరి శ్రీనివాస్, మామిడాల బాల మల్లేష్,కల్లెపు చంద్రయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, బాహు పేట మాజీ పాల ఛైర్మెన్ బూషె శ్రీశైలం,పంజాల మురళి,కొలనుపాక పాల డైరెక్టర్ పోతు ప్రవీణ్,బుడిగే లక్ష్మయ్య, వడ్డేపల్లి సాయి,ఎం.డీ.జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేనేత రుణమాఫీ అమలు చేయాలి రాములు

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




ప్రభుత్వం నూతనల సంక్షేమ కోసం 1000 కోట్లు కేటాయించామని చేనేత కళాకారుల వ్యక్తి గత రుణాలు మాఫీ చేశామని అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే చేనేత రుణమాఫీ అమలు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది తొమ్మిది సెప్టెంబర్ 2024న హైదరా బాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఐఐహెచ్టి ప్రారంభోత్సవం లో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు చేనేత వ్యక్తిగత రుణాలు 33 కోట్లు మాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే మాఫీ చేస్తామని సభలో ప్రకటించిన నేటి వరకు ఏ ఒక్క నేత కళాకారునికి ఒక రూపాయి కూడా మాఫీ కాలేదని మండిపడ్డారు. చేనేత అభయాసం పథకం అంటూ నూతన భరోసా కింద సంవత్సరానికి చేనేత కళాకారునికి 18000 వేలు, అనుబంధ కళాకారునికి 6000 వీటిని రెండు దాపాలుగా 9000 రూపాయలు 3000 నేతనుల అకౌంట్లో జమ చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్న వారి అకౌంట్లో జమ కాకపోవడంపై బాధాకరమన్నారు. వ్యవసాయం తర్వాత అతిపెద్ద గ్రామీణ చేనేత వ్యవస్థపై ఎందుకు ఇంత చిన్నచూపు అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. గత నాలుగు ఐదు రోజుల క్రితం మరో ముగ్గురు చేనేత కళాకారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చేనేత కళాకారులు రుణమాఫీని తక్షణమే ప్రకటించి ఉత్త రుణాలను ఎలాంటి షరతులు లేకుండా ప్రతి చేనేత కార్మికుడికి 50 వేల రూపాయలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి ,పాసికటి శ్రీనివాస్, కృష్ణమూర్తి ,శ్రీనివాస్ ,సంతోష్ కుమార్, నారాయణ, జలంధర్, లక్ష్మీనరసి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు



**ఇల్లంత కుంట, అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక**

ఇల్లంత కుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడి దేశ న్యాయ వ్యవస్థ పైనే దాడి అని పేర్కొన్నారు. దాడి చేసిన రాకేష్ కిషోర్పై లోతైన విచారణ జరిపి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 13న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు కాసుపాక శంకర్ మాదిగ, సావనపెల్లి ప్రభాకర్ మాదిగ, కాసుపాక రమేష్ మాదిగ, సావనపెల్లి రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన సైదులు అవయవ దానం

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన గంధ మల్ల సైదులు (27) దసరా రోజు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో చికిత్స కోసం హైదరాబాదులోని కామినేని హాస్పిటల్కు తరలించగా వైద్యులు అతనికి బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. వినేపద్యంలో బయట బృందం అవయవ దానం ప్రాముఖ్యత పై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా. వారు వెంటనే స్పందించి సైదులు యొక్క అవయవాలను మరో 8మందికి కొత్త జీవితాన్ని అందించే విధంగా అవకాశం ఇచ్చారు. జీవన దానం చేసిన ఇతరులకు ప్రాణాలు బహుకరించిన సైదులు కుటుంబ అందరి ప్రశంసలు అనుకుంటుంది.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఎన్ఎస్ యుఐ నాయకులు**



**ముధోల్: 11 అక్టోబర్ (తెలంగాణ పత్రిక )**

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముధోల్ నియోజకవర్గ ఎన్ఎస్ యు ఐ నాయకులు శశిధర్ కుమార్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను నిజామాబాద్ పట్టణం లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పై వివరిస్తున్నామని తెలియజే స్తున్నారు. గత కొన్నేళ్లుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రత్యేక దృష్టి సారించాలని ఆయనను కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక**



నర్సంపేట పట్టణం కమలాపురంకి చెందిన పొన్నాల స్వప్న- ప్రభాకర్ రెడ్డి దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న- ఆదిరెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్స్ శీలం రాంబాబు,జుర్రు రాజు, మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చా దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, ఊరటీ శ్రీకాంత్, సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో చల్లా రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా



తెలంగాణ పత్రిక అక్టోబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

పాలేరు నియోజకవర్గం నేత, పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో చల్లా రామకృష్ణారెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చల్లా రామకృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రామకృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, అభివృద్ధి దిశగా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ – "చల్లా రామకృష్ణారెడ్డి గారు పార్టీ పట్ల అంకితభావంతో, ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను," అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందంగా పాల్గొన్నారు.

## ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ - వివిధ దుకాణాలకు రూ.45,000 జరిమానా

– సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు – 5 కిలోల ప్లాస్టిక్ స్వాధీనం



తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు శానిటరీ విభాగం దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో మొత్తం రూ.45,000 జరిమానా విధించబడింది. జరిమానా విధించిన వివరాలు: మిస్సాన్ క్లాత్ స్టోర్ – రూ.4,000 (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం) సాంబయ్య మటన్ షాప్ – రూ.3,000 (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం)

బిర్యానీ పాయింట్ – రూ.8,000 (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం)

కృష్ణవేణి మెస్ – రూ.5,000 (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం)

C&D వ్యర్థాలు – రూ.10,000

C&D వ్యర్థాలు – రూ.5,000

C&D వ్యర్థాలు – రూ.5,000

C&D వ్యర్థాలు – రూ.5,000

మొత్తం జరిమానా: రూ.45,000/–ఈ చర్యల్లో సుమారు 5 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు. దాడి కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మల్లయ్య మరియు సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## పదేళ్లలో బీసీల కోసం బీఆర్ఎస్, బీజేపీ ఏం చేసింది

– కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

కొనిజర్ల అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక)



కొనిజర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే విధించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ శనివారం స్పందించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పదిఏండ్లు అధికారంలో ఉండి బీసీ రిజర్వేషన్ల మీద కనీసం బిల్లు కూడా పాస్ చేయించు కోలేని బిఆర్ఎస్ నాయకులంతా గొప్ప గొప్ప మేధావులంటా బిల్లు ఎలా పెట్టాలో తెలుసంట ఆర్డినెన్సులు ఎలా తీసుకురావాలో తెలుసు కేంద్రంతో ఎలా కోట్లాడలో తెలుసుని అంటున్నారు మరి ఇన్ని తెలిసి పదేండ్లు అధికారంలో ఉండి బిసిల పట్ల బిజెపి బిఆర్ఎస్‌ల కపట నాటకాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు మీరు చూపించిన నీతి ఏంటని ప్రశ్నించారు దేశంలో స్వాతంత్రం నుంచి పేదల పట్ల చట్టాలు చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీనే అని బిసి రిజర్వేషన్ల బిల్లు కూడా సాధించి తీరుతుందన్నారు.

# నిరక్షరాస్యులను మోసం చేసిన రియల్ వ్యాపారి

– 2 కోట్లకు కుచ్చు టోపీ

కోదాడ : అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక)

నిరక్షరాస్యతను అడ్డుపెట్టుకుని బాధితులకు ఇవ్వాల్సిన 2కోట్ల రూపాయలను ఇవ్వకుండా ఐదు సంవత్సరాలుగా మోసం చేస్తున్న ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. బాధితులు శనివారం రియల్ వ్యాపారి డాలర్ వెంచర్ ఎదుట వినూత్నంగా నిరసనకు దిగారు. బాధితుడు కుర్రి గోపయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన రియల్ వ్యాపారి వెంకటప్పయ్యకు గత ఐదేళ్ల క్రితం శ్రీరంగాపురం వద్ద గల 4.12 ఎకరాల భూమిని ఏడు కోట్లకు అమ్మేందుకు సిద్ధమయ్యారు. బాధితులకు ఐదు కోట్లు ముట్టజెప్పి మరో రెండు కోట్లు రిజిస్ట్రేషన్ పూర్తినయ్యాక ఇస్తానని నమ్మబలికారు. బాధితుల నిరక్షరాస్యతను అడ్డుపెట్టుకుని తప్పుడు సంతకాలతో రియల్ వ్యాపారి అధికారులను మేనేజ్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు బాధితుడు వాపోయారు. తమకు రావాల్సిన 2కోట్ల రూపాయలను ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. రావాల్సిన 2కోట్ల రూపాయలు ఇవ్వకపోవడంతో అమ్మిన



భూమి ఎదుట జేసీబీ సహాయంతో పెద్ద గుంత ఏర్పాటు చేసి బాధితులు నిరసనకు దిగారు.

# 13న సిద్దిపేట జిల్లా బంద్‌కు పిలుపు

– బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించాకే ఎన్నికలకు వెళ్లాలి.

– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్.

దుబ్బాక, అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక):

అఖిలపక్ష బీసీ నాయకులు బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తొగుట మండలంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బీసీలకు అన్యాయం చెయ్యవద్దని కోరారు. అగ్రవర్ణాలకు ఎటువంటి అన్యాయం జరగకపోయినప్పటికీ వారు కోర్టుల చుట్టూ తిరుగుతూ బీసీల నోటికాడి ముద్దను లాక్కునే ప్రయత్నం చేయడం విడ్డూరమన్నారు. రాబోయే కాలంలో భారీ ఎత్తున బీసీలమంతా, ఏకతాటిపైకి వచ్చి హక్కులను కాపాడుకుంటామన్నారు. ఈ నెల 13న సిద్దిపేట జిల్లా బందుకు పిలుపునిచ్చారు. బీసీ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్ర బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బిసి ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు.



ఈకార్యక్రమంలో నాయకులు దోమల కొమురయ్య, పాతుకుల వెంకటేశం, సిరినేని గోవర్ధన్, చిక్కుడు చంద్రం, చిక్కుడు రమేష్ , కుర్మా యాదగిరి, చిప్ప నరసింహులు, బండారు రమేష్ గౌడ్, గొడుగు ఐలయ్య, కృష్ణగౌడ్. బొడ్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండలంలో పర్యటించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి

భీమారం (తెలంగాణ పత్రిక అక్టోబర్ 11 )

జగిత్యాల జిల్లా భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో సర్వేనెంబర్ 890, 804 సుమారుగా 339 ఎకరాల వ్యవసాయ భూమి మరియు సర్వే నెంబర్ 437 రాజలింగంపేట గ్రామంలో 100 ఎకరాల భూమి సీతారామ ప్రాజెక్టు నష్టపరిహారంలో భాగంగా ఈ గ్రామాలలో వ్యవసాయ రైతుల భూమిని ఫారెస్ట్ వారికి అణ్యక్రాంతంగా అప్పగించినందువలన దీనికి నిరసన తెలియజేయడం జరిగింది, దాదాపుగా 71 రైతులకు రైతు భీమా, రైతు భరోసా గత 6



సంవత్సరాల నుండి రావడం లేదు వడ్లు అమ్మకాలు జరిగేటప్పుడు ఐ కే పి , సెంటర్ లలో రైతులు వడ్లు అమ్మడానికి ఇబ్బందులు ఎదుర్కొటున్నారాని తెలియ జేసారు. 5 గురి రైతులు కి రైతు బీమా వర్తించలేదు అని రైతు కుటుంబాలు నష్ట పోయినారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాధం పంజలా శ్రీనివాస్, వెన్నసురేష్ కార్యవర్గ సభ్యులు మునుగురు హనుమంతు, సుతారి రాములు, భూమయ్య, యమ్ డి.మొక్రం, శాంతక్క, వెన్నం రాధ, అక్రమ్,కౌన్సిల్ సభ్యులు, భవన నిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి రాంబాబు, దేవదాస్, ప్రజా నాట్య మండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్ బొల్లె రాజయ్య, బట్టు రాజయ్య, పాల్గొన్నారు.

# దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా తెలంగాణ నుండి తాళికోట హరికృష్ణ ప్రమాణ స్వీకారం

– హాజరైన కూరపాటి

అక్టోబర్ 11 ఖమ్మం నగరం (తెలంగాణ పత్రిక)

విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా తెలంగాణ నుండి ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ తదితరులు పాల్గొని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా కూరపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మన తెలంగాణ నుంచి ఆంధ్రాలో ఉన్న



ప్రముఖ దేవాలయాలకు బోర్డు సభ్యులుగా నియమించిన అందుకు చంద్రబాబు నాయుడు కి మరియు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే కాలంలో తెలంగాణలో కూడా కూటమి ప్రభుత్వం బలపడుతుంది అని అన్నారు అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకులు చంద్రబాబు నాయుడు తో సమావేశం ఉంటుందని ఆ సమావేశంలో తెలంగాణ



లో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం గురించి చర్చించడం జరిగిందని అన్నారు.

# మాందాపూర్ వాసి సాగరకు ఎంబిబిఎస్ డాక్టర్ ప్రధానం

– సామాన్య బీడీలు చుట్టే కుటుంబం నుండి డాక్టర్

కామారెడ్డి ,అక్టోబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా బీబీపేట్ మండలంలోని మాంధాపూర్ గ్రామానికి చెందిన అల్వాల శ్రీనివాస్ రేవతిల కుమారుడు అల్వాల సాగర్ మెడిసిటీ ఆవరణలో ఎంబిబిఎస్ పట్టా అందుకున్నాడు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిశ్రీ నవ భారతీ విద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు బీబీపేట్ మండలం మాంధాపూర్ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదివాడు. ఇంటర్మీడియట్ కామారెడ్డి జిల్లా కెంద్రం లొని ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో చదివాడు. సాగర్ సామాన్య కుటుంబంలో జన్మించి బీడీలు చుట్టే ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సాగర్




గురువుల తల్లిదండ్రుల కష్టాన్ని తెలుసుకొని గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తన భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని అందరూ తలెత్తుకునేలా డాక్టర్ పట్టాను పొందడం ఈ ప్రాంత వాసులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు సాగర్ స్వచ్ఛంద సంస్థలు అభినందిస్తున్నారు. ఎం బి బి ఎస్ మెడిసిటీలొ పూర్తి చేసి ఈ రోజు బసవతారకం




క్యాన్సర్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూరపాటి కృష్ణయ్య చేతుల మీదుగా పట్టా అందుకున్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

- అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి
- డబ్బు పై అత్యాశ తో, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న ప్రజలు.
- ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ ఎలాంటి సైబర్ నేరాలకైన 1930కి సంప్రదించాలి.
- ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 11 :-

దేశ వ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఈ వారం జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలలో బాధితులు వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నీడలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన పలు సైబర్ నేరాల వివరాలు సైబర్ నేరాల పద్ధతులు. నావల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితుడు దని లోన్ ఆప్ ద్వారా లోన్ వచ్చిందని భక్తుడు కొంత డబ్బు చెల్లించాలని బాధితుని వద్ద నుండి 10,270 రూపాయలను మోసం చేసి తస్కరించడం జరిగింది. ఇంస్టాగ్రామ్ నందు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయవచ్చు అని భాధిత నివాదం నుండి దాదాపు 9000 తిరస్కరించడం జరిగింది. తలమడుగు మండలానికి చెందిన ఒక వ్యక్తికి తక్కువ ధరకే ఐఫోన్ ఆఫర్లో వస్తుందని ఫోన్ ద్వారా నమ్మబలికి అతని వద్ద నుండి 28 వేల రూపాయలను తస్కరించడం జరిగింది. ఆన్లైన్ నందు టూరిజం పేరుతో డెల్ సౌత్ ట్రావెల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితుడు 75 వేల రూపాయలను చెల్లించగా అది మోసం అని తేలి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆన్లైన్ నందు వాట్సప్ నందు ఫేక్ అప్లికేషన్లు ఉంటాయి వాటి పట్ల అప్రమత్తతో ఉండాలని వాటిని డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు.

# ప్రభుత్వం బీసీ కులాల రిజర్వేషన్ పై పెట్టిన దృష్టి

- ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రిజర్వేషన్ పై ఎందుకు పెట్టట్లేదు
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదం
- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది
- ఏజెన్సీ ప్రాంత ఎస్సిల రిజర్వేషన్ తొలగించడం రాజ్యాంగ వ్యతిరేక చర్య
- గొల్లపల్లి దయానందరావు, బొమ్మెర శ్రీనివాస్ ఖండించారు.



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాలన సౌలభ్యం కోసం పేరుపడ్డ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ । ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన రాజకీయ రిజర్వేషన్ ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు దామాషా ఆధారంగా అమలు చేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని ఖండించారు. ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకులు మరియు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ గౌరవ సలహాదారు గొల్లపల్లి దయానందరావు.అదేవిధంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు స్థానిక ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, లేకుండా జనరల్ లో కలిపి తప్పిదం చేసిందని. అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ 42 శాతం అమలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజ్యాంగం కల్పించిన స్థానిక రిజర్వేషన్ మేమెంతో మాకంత రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో ప్రభుత్వాలు వివక్షత,ఆంక్షలు విధించడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా ఖండిస్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యధిక నిరు ద్ పేదలు దళితులేనని ఆవేదన వ్యక్తం చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి దాటివేస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగ హక్కులు పేద ప్రజలకే దక్కాలన్నదే రాజ్యాంగ సూత్రమని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే ద్వారా నీతో కొనసాగితే వచ్చే ఎన్నికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటు ద్వారానే బుద్ధి చెబుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో భూమి పుత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్,తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు ఎస్డి రషిదు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట రాష్ట్ర జేఏసీ కోకన్వీనర్ వేల్పుల భాస్కర్,ఇండికాపల్లి శంకర్, మంద వెంకటేశ్వర్లు,కన్నం చంద్రయ్య,సలిగంటి కొమరయ్య, స్వామి,రాజకుమార్,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జితేష్ వీ పాటిల్

- రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించిన సొసైటీ అధ్యక్షులు, కొత్వాల తోపాటు పాలకవర్గం సభ్యులు





కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ సహకార సంఘం కార్యాలయాన్ని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం సందర్శించారు. రైతుల వద్ద నుండి,పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ ద్వారా కేంద్ర ఏర్పాటు, సొసైటీ భవన పరిశీలన, చేశారు. ఈ సందర్భంగా, సొసైటీ అధ్యక్షులు, డీసీఎంస్, మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, తోపాటు పాలకవర్గం సభ్యులు, రైతు సమస్యల పై కలెక్టర్ కు వివరించారు, ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, సీఈఓ లక్ష్మీనారాయణ, లక్ష్మి, రురల్ ఆర్ ఐ, సిహెచ్ ,నళిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవం





అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవంను పురస్కరించుకుని శనివారం వేదమంత్రోచ్చరణలతో అర్చకులు మాన్య సూక్తముచే ఆంజనేయస్వామికి అభిషేకం,పూజాకార్యక్రమాలు చేసిన తదుపరి స్వస్తి వచనము,నవగ్రహా మండలం,దేవత ఆహ్వానము, సర్వతోభద్ర మండలం, ముఖ్య దేవత స్థాపణము, మహా గణపతి,రుద్రమన్యు హెూమం నిర్వహించి హారతి ఇవ్వడం జరిగింది,అనంతరం ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ చేశారు,ఈ సందర్భంగా ఈ పూజాకార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంజనేయస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

-ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి



దేవరుప్పుల అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక):

తల్లులకు, పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వడ్లకొండ సావిత్రి అన్నారు. శనివారం మండలంలోని కామారెడ్డి గూడెం సెంటర్ లో క్లస్టర్ స్థాయి సమావేశం జరగదు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు ,పిల్లలకు అందించే పోషకారం మంచి పోషకాల తో ఉండాలని సూచించారు. సెంటర్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఉప్పు, చెక్కర, నూనె వాడకం తగ్గించాలన్నారు. ప్రతి సెంటర్ లో పోషణ వాటిక ఏర్పాటు చేసి ఆకుకూరలు, కూరగాయల మొక్కలు పెంచాలన్నారు. పిల్లలు, తల్లులు అందరూ హాజరు అయ్యేవిదంగా చూడాలన్నారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ దేవేంద్ర, రామ తార, నిర్మల ,రాములమ్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంచగూడెంలో విషాదం

- ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. దసరా పండగకు, ఎంచగూడా గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్‌లు ఇద్దరూ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. కుటుంబ సభ్యులు అందరు వారి మేనత్త మృతి చెందడంతో అశోక నగరం గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద నే ఉన్నారు. ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు, ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్య మైంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ స్వయం గా రంగంలోకి దిగి గ్రామస్తుల సహాయం తో మరో బాలుడు జతిన్ మృత దేహం కూడా వెలికి తీశారు. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో ఎంచగూడా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వారిరువురి కుటుంబ సభ్యుల రోదనలతో, ఎంచగూడా గ్రామ ప్రజలు అందరూ కన్నీటి పర్యంతమయ్యారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఎస్సై పోచయ్య.



(తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 11 )

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచయ్య అన్నారు, శనివారం మండల కేంద్రమైన రేగోడు లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకొని టు వీలర్ వాహనాలు నడపాలని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి అని తెలిపారు, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్ప వని హెచ్చరించారు.

## అనాథ వృద్దుల కోసం అల్లం బాల కిషోర్ రెడ్డి. ఆర్థిక సహాయం

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలోఈ నెల 24 తారీఖు నాడు బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో జరిగే అనాథ వృద్దులకు ప్రతీ సంవత్సరం జరిగే పండుగ సందర్భంగా అల్లం బాల కిషోర్ రెడ్డి తమ వంతు సహాయంగా 10000/- రూపాయలు ఆర్థిక సాయం సంస్థ కో ఆర్డినేటర్ ముస్కు రజిత భర్త మసుకు రమేష్) అనుమాండ్ల రమకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా బాల కిషోర్ రెడ్డి అన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బీరంగూడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బాలల పథ సంచలన్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ మండలం బీరంగూడ నగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కిష్టారెడ్డిపేటలో 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల 200 మందికి పైగా చిన్నారులతో బాలల 'పథ సంచలన్' నిర్వహించారు. కాషాయం జెండాతో ధ్వజారోహణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కిలోమీటరు మేర పుర వీధుల గుండా చిన్నారులు ఉత్సాహంగా రూట్‌మార్చ్ చేశారు. పిల్లల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి సంఘ్ విలువలను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని సభ్యులు తెలిపారు. చిన్నారులను ఈ విధమైన దేశభక్తి కార్యక్రమాల్లో పాల్గొనేలా చేస్తున్న సంఘ్ పట్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. బీరంగూడ నగరానికి గర్వకారణంగా నిలిచేలా ఈ పథ సంచలన్ విజయవంతమైందని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వయంసేవకులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు కేంద్రం సహకరించాలి

– బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 11:

బీసీ రిజర్వేషన్ల అమలులో కేంద్రం ఆటంకం కలిగించిందని బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్ ఆరోపించారు. శనివారం వనపర్తిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశం తోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ బిల్లును పార్లమెంటుకు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికల నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ కోర్టు స్టే ద్వారా ఎన్నికలు వాయిదా పడడం బాధాకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఎవరు అడ్డుపడుతున్నారో ప్రజలు గమనిస్తూ ఉన్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ వనపర్తి టౌన్ అధ్యక్షులు దేవర శివ, రమేష్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందరామన్ గౌడ్, నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ మృతి పై సమగ్ర విచారణ జరిపాలి

– కుటుంబీకులు, దళిత సంఘాల నాయకులు కమిషన్ చైర్మన్ కు వినతి.

– సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామీ.



దుబ్బాక, అక్టోబర్11 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జిల్లాలగడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న సనాదుల వివేక్ అనుమానాస్పదంగా మరణించాడని వారి కుటుంబీకులు, దళిత సంఘాల నాయకులు శనివారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసి వినతి పత్రం సమర్పించారు. వివేక్ మృతి పై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై తగు చర్యలు తీసుకోని, న్యాయం చేయాలని విద్యార్థి అమ్మ నాన్న అయిన సనాదుల లావణ్య సత్యనారాయణ తమ గోడును చైర్మన్ కు విన్నవించారు. చైర్మన్ సానుకూలంగా స్పందించి విచారణ చేపట్టి, న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు పొలిట్ బ్యూరో చైర్మన్ శ్రీరాములు, అల్లిబిల్లి నర్సింగరావు, రమేష్, కనకయ్య, రాములు, సన్నీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 714లో పలు భవనాలు నిర్మాణం చేయాలి

ఓదెల అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక)

ఓదెల గ్రామంలో ఊర చెరువు సమీపంలో సర్వేనెంబర్ 714 ప్రభుత్వం భూమి దాదాపు 1. 29 గుంటలు. సర్వేనెంబర్ 715లో 38. గుంటలు మొత్తం 2.27 గుంటల ప్రభుత్వ భూమి. ఉన్నందున. గ్రామ ప్రజల మండల ప్రజల సౌకర్యార్థం కోసం ఈ స్థలంలో సబ్ పోస్ట్ ఆఫీస్ గ్రంథాలయం. ఆయుర్వేదిక్ హాస్పిటల్. రైతు సహకార సంఘం భవనం నిర్మాణం చేస్తే ప్రజలకు సౌకర్యార్థంగా అదేవిధంగా ఇందులోనే మహిళా భవనం నిర్మాణం చేపడితే చాలా అందుబాటులో ఉండి ప్రజలకు అనేక ప్రయోజనాలు జరుగుతాయని అదేవిధంగా సమీపంలో ఉన్న బస్టాండు కూరగాయల మార్కెట్ అంగన్వాడి కేంద్ర పశు వైద్యశాల శివాలయం గ్రామపంచాయతీ కార్యాలయం ఒకే కాడ ఉండడంవల్ల గ్రామ ప్రజలకు ఎంతో సౌకర్యంగా





ఉంటుందని అదేవిధంగా గ్రామంలో దాదాపు 12 వేల పైచిలుకు జనాభా కలిగి ఉన్నారని ఈ భవనాలు నిర్మాణం గనక చేస్తే చాలా ఉపయోగం అవుతుందని లేకపోతే ఈ భూమి ఆక్రమణకు గురై అవకాశం ఉందని ఇప్పటికే భూమి కొంత ఆక్రమణకు గురైందని పలు విమర్శలు ఉన్నాయని అదే విధంగా ఇక్కడ పోచమ్మ గుడి నిర్మాణం పూర్తయిందని. దీనికి తోడు ఈ భవనాలు నిర్మాణం చేపడితే అందరికి అందుబాటులో ఉండి మంచి సౌకర్యం కలుగుతుందని ఇది గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి ఈ భవనాలు నిర్మాణం చేసి ప్రజలకు మేలైన సౌకర్యం కల్పించే విధంగా చూడాలని అదేవిధంగా ప్రభుత్వ భూమిని గుర్తించి దాని చుట్టూ హద్దులు నిర్ణయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

– అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి.

మణుగూరు అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక

గత నాలుగు రోజుల క్రితం మణుగూరు రామానుజవరం గ్రామానికి చెందిన ఇసుక ర్యాంపు నుండి దొంగ నకిలీ డిడిలతో లారీలలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న అశ్వాపురం సిఐ. అశోక్ రెడ్డి పట్టుకొని కేసు నమోదు చేసిన విషయం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. ఐతే ఇప్పటివరకు సంబంధిత అధికారులు కనీసం అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ సంబంధిత అధికారుల అలసత్వానికి నిలువుటద్దంగా మారింది. ఈ నేపథ్యంలో రామానుజవరం రాంపులు ఏం జరుగుతోంది అన్న విషయం తెలుసుకోవడంలో భాగంగా శుక్రవారం అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, విజిలెన్స్ అధికారులు కలిసి ఇసుక ర్యాంపుని పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఇసుక ర్యాంపు నుండి ప్రభుత్వ నిర్ధారించిన డీడీలు లేకుండా నకిలీ డీడీలు సృష్టించి అక్రమ ఇసుక రవాణా చేయడానికి ఎవరు ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను ఈ సందర్భంగా హెచ్చరించారు.





## ఎన్నికలు ఎప్పుడు అయినా బీఆర్ఎస్ దే విజయం..

అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిన అభివృద్ధి పనులు ఏవీ లేవని, తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మంజూరు చేసిన పనులను కూడా పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. శుక్రవారం అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం లో మడకం మల్లేశ్వరరావు-గంగమ్మ దంపతుల కుమారుడు దుర్గా ప్రసాద్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తరువాత నారాయణపురం లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పరస్పర ఐక్యతతో పని చేసి పార్టీని ఘన విజయానికి నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందపాటి రాజమోహన్ రెడ్డి, చందా లక్ష్మీ నరసయ్య, నారం రాజశేఖర్, మిండ దుర్గా రావు, తల్లాడ వెంకటేశ్వరరావు, సొమ్ము, నల్లపు చందర్ రావు, కాటూరి నాగేంద్ర, నాగయ్య, రమణయ్య, చిలకయ్య, జక్కుల అర్జున్, చందా కుమారస్వామి, పసుపులేటి శివ, కొలూరి నరేష్, రమణ, తుంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత గంజాయి రవాణా ముఠా అరెస్ట్

అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక



విశాఖ పట్టణం నుండి అశ్వారావుపేట మీదుగా నాగపూర్ కు తరలిస్తున్న రూ.1 కోటి 11 లక్షల విలువైన 222 కిలోల నిషేధిత గంజాయిని శనివారం టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. సీఐ నాగరాజు రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 8.30 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీలక్ష్మి తులసి ఆగ్రో పేపర్ మిల్స్ సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం వైపు నుండి అతివేగంగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ (ఏపీ 08 బీవీ 5868) కారును అడ్డగించి తనిఖీ చేయగా, అందులో 111 ప్యాకెట్లలో నింపిన 222 కిలోల గంజాయి లభించింది. దీనిపై విచారణలో హైదరాబాద్ కు చెందిన ఏ1 ఉగంరాల సరీన్ కుమార్ (రవాణాదారుడు), బెల్లంపల్లి కి చెందిన ఏ2 బాబర్ ఖాన్ (కారు యజమాని)లను అదుపులోకి తీసుకున్నారు. వారు విశాఖకు చెందిన ఏ3 పంగి శ్రీను వద్ద రూ.4 లక్షలకు గంజాయి కొనుగోలు చేసి, మహారాష్ట్ర నాగపూర్ కు చెందిన ఏ6 ఇంతియాజ్ కు అధిక ధరకు విక్రయించేందుకు వెళ్తుండగా పట్టుబడ్డారు. వాహన తనిఖీలను తప్పించుకునేందుకు హైదరాబాద్ కు చెందిన ఏ4 ఎండీ ఫిరోజ్, ఏ5 సంతోష్ లను పైలట్ వాహనాలుగా వినియోగించి నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి రవాణా ముఠాను పట్టుకున్న అశ్వారావుపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు. స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు మొబైల్ ఫోన్లు, రూ.4 వేలు నగదు, జియో రూటర్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై నార్కోటిక్ యాక్ట్ కింద 250/2025 కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు. అరెస్టయిన సరీన్ కుమార్ పై గతంలో రెండు నార్కోటిక్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. సోదాల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, అశ్వారావుపేట అదనపు ఎస్సై రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌లో ఉద్రిక్తత.. 11 మంది నిరసనకారులు మృతి

అక్టోబర్ 11, తెలంగాణ పత్రిక

ఇస్లామిక అతివాద సంస్థ 'తెహ్రీక్-ఇ-లబ్బాయిక్ పాకిస్తాన్ ' చేపట్టిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా, పాలస్తీనాకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో తీవ్ర హింస చోటు చేసుకుంది. పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. దీంతో పంజాబ్ పోలీసులు నిరసనకారులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 11 మంది నిరసనకారులు మరణించారని, 50 మందికి పైగా గాయపడ్డారని టీఎల్‌పీ చెప్పింది. గాజాలో ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా గురువారం నిరసనలు ప్రారంభమయ్యాయి. పోలీసులు ఆందోళనకారులపై టియర్ గ్యాస్, లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. లాహోర్‌లోని ఆజాదీ చౌక్ సమీపంలో ఘర్షణలు తీవ్రమయ్యాయి. పోలీసులు వాహనాలకు నిప్పంటించారు. మరోవైపు, ఇస్లామాబాద్ వైపు వెళ్తున్న నిరసనకారుల్ని అడ్డుకునేందుకు రోడ్లపై కంటైనర్లను మోహరించారు.

# గల్ఫ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతదేహం నేడు స్వగ్రామం చేరిక

**-కన్నీటి పర్వతంలో కుటుంబ సభ్యులు స్నేహితులు**

**-ముస్తఫానగర్ లో విషాదం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 11





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన దోమకొండ శ్రీకాంత్ యాదవ్ 26 సంవత్సరాల గల యువకుడు ఉన్న ఊరిలో ఉపాధి కరువై సరైన పని లేక గల్ఫ్ బాట పట్టి రోడ్డు ప్రమాదంలో మరణించగా నేడు మృతదేహం స్వగ్రామం ముస్తఫానగర్ చేయడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి గ్రామంలో సరైన పని లేక కుటుంబ పోషణ కొరకు అప్పుచేసి గత కొద్ది రోజుల క్రితం దుబాయ్ వెళ్ళాడు ఈనెల నాలుగవ తేదీన అక్కడ రోజు మాదిరిగానే పనికి వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఉండగా పరిస్థితి విషమించి ఈ నెల ఏడవ తేదీన శ్రీకాంత్ మృతించాడు అక్కడ ఉన్న స్నేహితులు కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో శోకసంద్రంలో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు నేడు చనిపోయిన శ్రీకాంత్ మృతదేహం రావడంతో స్నేహితులు గ్రామస్తులు చేరుకొని కన్నీటి వీడికోలు పలుకుతూ అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు జరపాలి

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్**

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక)




బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కోటా కేటాయిస్తూ విడుదల చేసిన జీ.ఓ 9ను రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే కారణంగా ప్రభుత్వం బాధ్యతను బీఆర్ఎస్‌పై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. బీసీల ఓటు బ్యాంకుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బలహీన వర్గాల గొంతు కోస్తోందని రవి గౌడ్ మండిపడ్డారు. జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్, బీజేపీలు బీసీలను మోసం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల రిజర్వేషన్‌పై పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధి చూపి 42 శాతం రిజర్వేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని జాతీయ పార్టీలపై బీసీ బిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని వ్యాఖ్యానించారు. ఈ బీఆర్ఎస్ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేశం, శివరాం, కాసర్ల శ్రీనివాస్, మొగిలి, పరుశరాములు, సంతోష్, కర్రె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్.ప్రధానకార్యదర్శి-కుంజా.సూర్య కుటుంబ సమేతంగా నూతన వధువు-వరూలను ఆశీర్వదించిన కుంజా.కుసుమాంజలి-సూర్య

ఏటూరునాగారం (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 11,జిల్లా బ్యూరో,



తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు ,సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి.డాక్టర్,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు వారి కోడలు-కుమారుడు తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్.ప్రధానకార్యదర్శి-కుంజా.సూర్యకుటుంబసమేతంగా కలిసి ఈరోజుఏటూరునాగారం మండల కేంద్రంలో జిల్లా ప్రధానకార్యదర్శి-గుడ్ల.దేవేందర్,కుమార్తె-మణిచందన-భిక్షపతి ల వివాహమహోత్సవానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలోభాగంగా,,,ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,జిల్లా బి సీ సెల్ అధ్యక్షుడు -వంగ.రవి యాదవ్,జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్-కర్రి.నాగేంద్రబాబు,రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్-వసంత.శ్రీనివాస్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు-సర్వ.అక్షిత్,మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్-సోదరి.హరీష్,ములుగు మండల మహిళా అధ్యక్షురాలు-గుంటోజు.పావని మరియు యూత్ నాయకులు-మేకల.రాజేష్,బండి.రమేష్,పల్లకొండ.శ్యామ్,బత్తుల.గణేష్,పనికెల.రాజు,అల్లాల.క్రాంతి మరియు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దశబ్దాలుగా బీసీలకు ద్రోహం

**-బీసీలారా! ఇకనైనా ఏకమవుదాం!బీసీల ఐక్యతను చాటుదాం!!**

**-మ్యాడ శ్రీనివాస్ పటేల్ (మున్నూరుకాపు యూత్ అధ్యక్షుడు బీర్పూర్ మండలం)**

బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) అక్టోబర్ 11



తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9 పైన హైకోర్టులో స్టే విధించడం మన బీసీలకు తీవ్ర అన్యాయం అని రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో రిజర్వేషన్ బిల్లు పై ప్రక్రియ జరుపకుండా రెండేళ్లగా నాటకాలు ఆడి కోర్టులో నిలబడని జీవో తీసుకొచ్చి బీసీ వర్గాల ప్రజలకు నోటికాడి ముద్దను లాగేసారని రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వల్లే తమకు అన్యాయం జరిగిందని విమర్శించారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ నేతలతో ఢిల్లీ వేదికగా కొట్లాడి 42%బీసీ రిజర్వేషన్ బిల్లు అధికారికంగా అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అలాగే తెలంగాణ లోని బీసీ సమాజం ఇప్పటికైనా ఏకతాటిపైకి వచ్చి మన హక్కుల కోసం ఉద్యమించకపోతే మన భవిష్యత్తు మన ముందు తరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని బీసీలపై చిన్న చూపు చూస్తు బీసీలను అనుగాదొక్కాలని చూస్తున్న అగ్రకుల నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని అప్పుడే మన రాజ్యాధికారం మన హక్కులను సాధించుకుంటామని పేర్కొన్నారు.

# ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్





(తెలంగాణ దినపత్రిక) అక్టోబర్ 11

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణంలో సిబ్బందితో కలిసి తైవాన్ మామిడి పనస మొక్కలు నాటారు ఈ సందర్భంగా సీనియర్ సూపరిండెంట్ రవి మాట్లాడుతూ ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న విశ్వామిత్ర చౌహాన్ తో కలిసి మొక్కలు నాటడం ఆనందంగా ఉందని అన్నారు చిన్న వయసులో పర్యావరణం పై మక్కువతో మొక్కలు నాటడం సమాజ స్పృహ కలిగి ఉండడం అభినందనీయం ఐదో పదో మొక్కలు నాటడం చూసాను కానీ చిన్నారి ఏకంగా 1227 రోజులుగా ప్రతిరోజు మొక్కలు నాటడం నిజంగా ఆశ్చర్యకరం ఆదర్శప్రాయం ప్రతి ఒక్కరు సంవత్సరానికి 12 మొక్కలైన నాటే విధంగా ముందుకు కదలాలని అన్నారు అనంతరం బాలికలను ఉద్దేశిస్తూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అనర్ధాలను నివారించి వారి హక్కులను కాపాడాలని అన్నారు ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ రక్షణ హింస బలవంతపు బాల్య వివాహంపై వివక్షతపై అవగాహన కలిగించాలని ఆడపిల్లలను వారు అనుకున్న రంగాలలో రాణించేలా వారికి స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది సూపరిండెంట్ రమేష్ సీనియర్ స్టెనోగ్రాఫర్ ప్రమీల స్టెనోగ్రాఫర్ కోటేశ్వరావు మీనా కుమారి యాద రమణి సుశీల హైమావతి బేగం ఉష సురేష్ అనంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయానికి భూమి పూజ

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 11

దుర్గ మాత ఆలయ నిర్మాణం కొరకై భూమి పూజ కార్యక్రమం గ్రామ పెద్ద మనుషుల ,గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం 8:45 నిముషాలకు పంచమి తిథి రోహిణి నక్షత్ర యుక్తేన తులా లగ్న పుష్కరంశ శుభముహూర్తమున భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,పెద్దమనుషులు పాల్గొన్నారు.

# మహిళలు చెట్టు కట్టేసి అత్యాచారం....



తెలంగాణ పత్రిక/కొల్చారం:

గుర్తు తెలియని వ్యక్తులు మహిళనుచెట్టుకు కట్టేసి అత్యాచారానికి పాల్పడిన సంఘటన శనివారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులో వెలుగు చూసింది. గ్రామస్తులు, కొల్చారం పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ మండలం రాలమడుగు పంచాయతీ పరిధిలోని జాన్కంపల్లి సంగాయిగూడ తండాకు చెందిన గిరిజన మహిళను పొత్తంశెట్టి పల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో ఉన్న గాలి అనిల్ కుమార్ ఖాళీ స్థలం వెనుక ఉన్న చెట్లకు కట్టేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన కొల్చారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళను మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక సంఘటన స్థలాన్ని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, కొల్చారం ఎస్ఐ మహ్మద్ మోహినుద్దీన్లు సందర్శించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా రామిశెట్టిఅప్పారావు జన్మదిన వేడుకలు



మఠంపల్లి, అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక )

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి రామిశెట్టి అప్పారావు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా కుటుంబసభ్యులు, అభిమానుల, గ్రామస్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తనజీవితం పెదప్రజలకే అంకితమనిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దీవెనలతో గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని, తనకు శుభాకాంక్షలు తెలిసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# రాష్ట్రమున్నూరు కాపు సభ్యత్వ కార్డు పంపిణీ చేసిన ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర పటేల్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 11

రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్ గంభీరావుపేట సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం రోజున మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం పటేల్ అధ్యక్షులు మేరకు, ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా, శనివారం రోజున తన కార్యాలయంలో మున్నూరు కాపు ఐడి "కార్డుల "పంపిణీ చేసినారు అనంతరం ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపులు అన్ని విధాల ఎదగాలని, కోరారు, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం మాట్లాడుతూ, మున్నూరు కాపులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, రాష్ట్రంలో కాపుల కోసం ఎంత దూరమైనా వస్తానని, కాపుల అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, ఎంపీ తోపాటు, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజేషన్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్, చత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, పల్లె శ్రీనివాస్ పటేల్, కొట్టే వెంకటేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ కిషోర్ కుమార్‌కు పీహెచ్‌డీ

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక



ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రతిభ కనబరిచిన గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి బి. కిషోర్ కుమార్‌కు పీహెచ్‌డీ పట్టా లభించింది. క్యాన్సర్ నిరోధక ఔషధాల పంపిణీ కోసం నానోబబుల్ సాంకేతికత ఆధారంగా అల్ట్రాసౌండ్-సహాయక ఔషధ పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేసినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన ప్రిన్సిపల్ ప్రొ. జి. శివకుమార్ తెలిపారు. జీవ అనుకూల PLGA నానోబబుల్స్ ద్వారా దసటినిబ్, పాల్బోసిక్లిబ్ వంటి ఔషధాలను కణితి ప్రాంతంలో ఖచ్చితంగా విడుదల చేసే పద్ధతిని ఆయన అభివృద్ధి చేశారు. ఈ పరిశోధన క్యాన్సర్ చికిత్సలో ప్రెసిషన్ ఆంకాలజీ దిశగా కీలక ముందడుగుగా నిలిచిందని గీతం విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. డాక్టర్ కిషోర్ కుమార్ విజయాన్ని అదనపు ఉపకులపతి ప్రొ. డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, అధ్యాపకులు అభినందించారు.

## భవన నిర్మాణ కార్మిక పెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాధారాపు మల్లేశం ఎన్నిక.

-సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంపిక.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 11.



తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సి డబ్ల్యూ ఎఫ్ ఐ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వలిగొండ మండల పరిధిలో మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు

ఈనెల 8 9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభలు జరిగాయి ఈ మహాసభల్లో మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను నిర్మించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు వెల్ఫేర్ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో 12 ను సవరించి బోర్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు లేబర్ కోట్లను రద్దు చేయాలని 1996 కేంద్ర చట్టం 1998 చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని డిమాండ్ చేశారు భవన మరియు ఇతర నిర్మాణరంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పని ప్రదేశంలో మహిళా కార్మికులపై జరుగుతున్న దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని కోరారు వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న నిధుల దుర్వినియోగం పైన సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఈ మండలంలో భవన నిర్మాణ కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు

## పల్లెల్లో కార్పొరేట్ వైద్యం

-ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం

-గుర్రం కిరణ్



ఓదెల అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలంలోని భీమరపల్లె గ్రామంలో శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో భీమరపల్లి గ్రామంలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ. పల్లెల్లోకి కార్పొరేట్ వైద్యం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అని అన్నారు .. భీమారిపల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో లేని డాక్టర్లు అవస్థలు పడుతున్న స్థానికులు

-పి హెచ్ సి ఆరోగ్య కేంద్రంపై స్థానికుల ఆగ్రహం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 11




రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోజున వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు, రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత ఆరోగ్య కేంద్రానికి వచ్చిన తమకు పట్టించుకునే నాధుడే లేడని మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకే తాళం వేశారని, కొత్తపల్లి గ్రామం నుండి వచ్చి దిక్కుతోచని స్థితిలో వెనదిరిగి వెళ్తున్నామని రోగులు ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని సరైన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారుల తక్షణమే స్పందించి వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు.

## ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు రేవెల్లి రాజు అంతిమయాత్రలో పాల్గొన్న రాజకీయ నాయకులు మిత్రబృందము కాలనీవాసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 11 ( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు రేవెల్లి రాజు అకాల మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.వారి కుటుంబానికి ధైర్యం, ఆర్థికంగా బలం కలగాలని కోరుకుంటున్నాముఏ వ్యక్తి పుట్టుకతో చెడ్డవాడు కాదు, మంచివాడు కాదు. ప్రతి ఒక్కరూ ఎదగాలని, మంచి జీవితం గడపాలని కోరుకుంటారు ఎవరికైనా జీవితంలో ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు వ్యక్తిగత సమస్యలు రావడం సహజమే దురదృష్టవశాత్తు ఒక మనిషి సోషల్ మీడియా విమర్శలు అపార్థాలు అవమానాల వల్ల తన ప్రాణం తీసుకోవాల్సిన పరిస్థితికి చేరడం మన సమాజం మొత్తానికి ఒక హెచ్చరిక తల్లిని దూషించడం, కొట్టడం ఎవరూ సమర్థించరు అది తప్పే కాని ఆ వ్యక్తి ఆ స్థితికి ఎందుకు వచ్చాడు ఏ పరిస్థితులు అతడిని ఆ విధంగా మార్చాయి అనేది మనకు తెలియదు అతను చేసిన తప్పు సోషల్ మీడియా లో రావడం వలన తప్పును సరిదిద్దుకోలేక ఒక్క సోషల్ మీడియా పోస్ట్ కూడ ఒకరి జీవితాన్ని బలితీసుకోవడం జరిగింది, మన మాటలకూమన పోస్టులకూ మానవత్వం ఇవ్వండి ఏదైనా రాసే ముందు ఒకసారి కాదురెండు సార్లు ఆలోచించండి. మీరు ద్వేషించే వ్యక్తికి కూడా ఒక కుటుంబం ఉంటుంది. ఆ కుటుంబంలో పిల్లలు ఉంటారు, వారు అభం శుభం తెలియని చిన్నారులు వారి భవిష్యత్తు కూడా మన మాటలతో మన ప్రవర్తనతో ముడిపడి ఉంటుంది.మనకు రాజకీయాలు ఒక వేదిక ప్రజాసేవ మన ధర్మం. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆలోచన చేయండి, సేవ పేరు తో రాజకీయ ల లో పని చేస్తున్న మనం ఆశయం పేరు తో ఆశలకు లోనై అది కావాలి ఇది కావాలి అని కోపాలు, ద్వేశాలు పెంచుకోవడం ఎవ్వరిని ఎప్పుడు ఎక్కడ తగ్గించాలని రాజకీయం చేస్తూ, అదేదో సాధించామని మానవత్వం మరచిపోయి సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత పోస్టు పెట్టడం, గౌరవం ఇవ్వకున్నా ఫర్వ లేదు కాని ఇటువంటి ఇబ్బంది ఎవ్వరికి జరుగకుండా మనమందరం ఉండాలని, రాజు వీడియో చుసిన ప్రపంచంలో తల్లిని ఎవరు కొట్టారు నేను తప్పు చేశానని ఒప్పుకొని వీడియో వైరల్ అయినంత వల్లే తలెత్తుకొని తిరగలేదని పరువు కోసం బ్రతికే మనిషిని అని తనకు తాను సెల్ఫీ వీడియో పెట్టుకుని చెడిపోవడం చాలా బాధాకరమని పలువురు నాయకులు అన్నారు రేవెల్లి రాజు నివాసము నుండి బీరప్ప గడ్డ లోని కురుమ సంఘం స్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాజీ మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు హరీష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఉప్పల్ సీనియర్ బిజెపి నాయకులు బొంగు రమేష్ గౌడ్ రావుల బాలకృష్ణ గౌడ్ రెడ్డి గారి దేవేందర్ రెడ్డి కొల్లు బాల్రాజ్ గోనె శ్రీకాంత్ రామంతపూర్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర జనరల్ సెక్రెటరీ తీగ విట్టల్ రావు ముదిరాజ్ డివిజన్ కమిటీ రేవల్లి రాజు సన్నిహితులు స్నేహితులు అభిమానులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర రేవెల్లి రాజు కు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-నిరుపేద కుటుంబాల వైద్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

-రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్

తంగళ్లపల్లి అక్టోబర్ 11(తెలంగాణ పత్రిక)



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ తో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ 22500/-,భీమనపల్లి అజయ్ 10500/-,ఎండి చిన్నియాభి 51000/- లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ)కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొద్దు రాధవ్వ,అంబటి ఆంజనేయులు,అడేపు శ్రీనివాస్,అంకారపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువుల వినియోగం పెరగాలి

-విలేకరుల సమావేశంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 11



మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పప్పు దినుసులు నూనె గింజలకు మద్దతు ధరకు అదనంగా ప్రోత్సాహకంగా 200 రూపాయలు అందించారు.కేంద్రం రాష్ట్రం సమన్వయంతో పప్పు దినుసులు, నూనె గింజలకు రూ.1000 ప్రోత్సాహకం అందించాలి.పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేపట్టాలంటే కోతుల బెడద నివారణ తో పాటు గిట్టుబాటు కల్పించాలి.రైతాంగానికి కోతుల బెడద గురించి శాసన మండలిలో చర్చించామని గుర్తు చేశారు. రసాయనిక ఎరువులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ప్రోత్సాహకాలు సేంద్రీయ ఎరువులకు అందించాలి. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగంలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని చెబుతూ,సేంద్రీయ ఎరువుల వినియోగం పెరగాలని చెప్పడం హర్షించదగ్గ విషయం. దన్, ధాన్య కృషి యోజన ప్రధాన మంత్రి భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలి. రసాయనిక ఎరువులు,పురుగు మందుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ సాగు చేయాలని చెప్పడం హర్షించదగ్గవిషయం.కోతుల బెడద నివారణకు పామాయిల్ సాగు చేయాలి.కోతుల బెడద నివారణ పై దృష్టి కేంద్రీకరించాలి.ఈ ప్రమాదాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టకపోతే వ్యవసాయ సాగు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది.కోతుల పునరుత్పత్తి నిలిపి వేసేలా ప్రతి జిల్లాలో స్టెరిలైజేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి రైతులు పంట రక్షణ కోసం చుట్టూ సోలార్ ఫెన్సింగ్ పై 50 శాతం రాయితీ ఇవ్వాలి.రసాయనిక ఎరువుల అధిక వినియోగం తో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించేందుకు ఇంటి అవసరాల కోసం సేంద్రీయ సాగు చేపడుతున్నారు.రసాయనిక ఎరువులకు కల్పించే రాయితీలు, సేంద్రీయ ఎరువుల తయారీకి కల్పించాలి.రైతుగా,ప్రజా ప్రతినిధిగా సుదీర్ఘ నా అనుభవాన్ని జోడించి,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, సీఎం రేవంత్ రెడ్డి కి విన్న వించుకుంటున్న.భవిష్యత్ వ్యవసాయ సాగు,సేంద్రీయ ఎరువుల వినియోగం పెరిగేలా చర్యలు చేపట్టాలి.రసాయనిక ఎరువులకు కల్పిస్తున్న రాయితీ లు సేంద్రీయ ఎరువులకు కల్పిస్తూ, ప్రజల ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత ప్రధాన మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం రేవంత్ రెడ్డి, చట్ట సభలకు ఎన్నికైన ప్రతినిధులందరికీ లేఖ రాస్తాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

**అక్టోబర్ 11 ఖమ్మం నగరం (తెలంగాణ పత్రిక)**

ఖమ్మం నగరం స్థానిక మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమము జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రామ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ వృద్ధులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మాదగ్గరకు రావచ్చు అని వారికి తగిన సలహాలు సమస్యలకు పరిష్కారాలు మీకు ఇవ్వగలమని భరోసా ఇచ్చినారు. అలాగే డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గల సీనియర్ సీజన్స్ కి ఎటువంటి సమస్యలు వచ్చినా నా దగ్గరికి వచ్చిన మీకు త్వరితగతిన పరిష్కారం చేయగలరని సూచించారు. అలాగే సీనియర్ సిటిజన్స్ యొక్క సలహాలు వారి యొక్క సూచనలు మనకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ సురేష్ సైబర్ క్రైమ్ కి సంబంధించిన ఎటువంటి సమస్యలు



అయినా మా దగ్గరకు వస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి వెన్నెముక అని పేర్కొన్నారు. అలాగే డాక్టర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ మీయొక్క ఆరోగ్యం పట్ల ఎప్పుడు జాగ్రత్తగా ఉండాలని అలాగే బిపి షుగర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు డాక్టర్ సంప్రదించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంనకు వచ్చిన వృద్ధులకు సన్మానం చేయడం జరిగినది. ఈ సన్మాన గ్రహీతలు రిటైర్డ్ డిఎస్పి కేదాసు నరసయ్య, రాయల వెంకటేశ్వర్లు, ఆకుల గణపతిరావు,భూపాల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, కే.కృష్ణమూర్తి, పరిష పుల్లయ్య, ఉత్తమ మాతృమూర్తి సరోజినీ బాయ్, రామ్మోహన్రావు, రామలింగారెడ్డి,రచ్చ రామారావు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన మహబూబాద్ జిల్లా ప్రెసిడెంట్, సెక్రటరీ సోమిరెడ్డి మరియు దామోదర్ సన్మానించడం జరిగినది. ఈ సన్మాన గ్రహీతలకు పూల మాలలు సాలువ మెమొంతాలతో జనరల్ సెక్రెటరీ సాదినేని జనార్ధన్ రావు వీరందరినీ ఆహ్వానించారు. ఈ సభ వేదికకు కొత్త సత్యనారాయణ రెడ్డి ఇచ్చిన ప్రముఖుల అందరిని స్టేజి మీద ఆహ్వానించి వారిని పరిచయం గావించినారు. యొక్క కార్యక్రమంనకు జిల్లా నలుమూల నుండి 300 పైగా వృద్ధులు పాల్గొన్నారు. ఉదయం నుండి వీరికి కావలసిన అల్పాహారము మరియు బోజన సదుపాయాలను కూడా ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ మూలగుండ్ల శ్రీహరి, సెక్రటరీ జి.సూర్య ప్రకాష్ రావు, గౌరవ గౌరవసలహాదారు గోవర్ధన రావు, జల్ల వెంకటేశ్వర్లు,గజేంద్ర నాగేశ్వరరావు, తాత రాఘవయ్య, కుటుంబరావు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్మశాన వాటిక స్థలం కబ్జాపై న్యాయపోరాటం చేస్తాం

**-కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గే మల్లేష్ ...**

**-రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 11:**

సికింద్రాబాద్ బన్సీలాల్ పేట్ లో కురుమ కులస్తుల చెందిన 16 గుంటల శ్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైన విషయం విదితమే. ఈ స్మశాన వాటిక స్థల విషయమై న్యాయ పోరాటం చేశామని,ఈ కబ్జా వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేష్ అన్నారు. శనివారం నాడు కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, స్థానికులతో కలిసి ఆయన కబ్జాకు గురైన ప్రాంతం వద్ద మీడియాతో మాట్లాడుతూ స్మశాన వాటికకు సంబంధించి 16 గుంటల భూమి ఉన్నట్లు గా రెవెన్యూ రికార్డులో ఉందని అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారని చెప్పారు. ఇటీవల 350 గజాల స్థలంలో ఓ వ్యక్తి నిర్మాణం ప్రారంభించగా స్మశాన



వాటిక స్థలంలో నిర్మాణం ఎలా చేస్తారని స్థానిక కురువ సంఘం నాయకులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంలో నిర్మాణదారుడుకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నాడు. ఇదే సాకుతో అధికారులు ఈ వ్యవహారం కోర్టులో నడుస్తుంది,స్పష్టమైన ఆదేశం వస్తే గాని తాము చర్యకు తీసుకోలేమని చెప్పారు. నిర్మాణమైతున్న 350 గజాల స్థలానికి మాత్రమే స్టే ఉందని మిగతా 1600 గజాల స్థలంపై ఎలాంటి స్టే లేదని,ఆ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకావాలని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అధికారులను కోరారు. ఈ విషయమై కురుమ సంఘం నాయకులతో కలిసి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలుస్తామన్నారు. అక్రమ ధ్రువపత్రాలు సమర్పించి జిహెచ్ఎంసి నుంచి అనుమతి పొందిన విషయాన్ని కూడా తీసుకెళ్లి భవన నిర్మాణ అనుమతిని రద్దు చేపిస్తామని చెప్పారు. గతంలో స్థానిక కురుమ సంఘం నాయకులు హైడ్రా కమిషనర్ను, మున్సిపల్ కమిషనర్ను కలిసి ఫిర్యాదు కూడా చేశారని చెప్పారు. ఈ స్మశాన వాటిక స్థలం స్వాధీనం చేసుకునేంతవరకు రాష్ట్రకురుమ సంఘం న్యాయపరంగా,ఆర్థికంగా స్థానిక సంఘానికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్,కుర్మ సంఘం నాయకురాలు మంత్రి కళావతి, సంతోష్,ప్రవీణ్,మంత్రి సునీల్, దినేష్, బన్సీలాల్ పేట్ డివిజన్ కురుమ సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్,అరుణ్ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే భారత ప్రభుత్వ ధ్యేయం ప్రధాని నరేంద్ర మోడీ- కట్కూరి అశోక్ రెడ్డి

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 11 )**

అన్నదాతలపట్ల గౌరవం సుసంపన్న దేశ నిర్మాణం కోసం ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా ఈరోజు రైతుల సంక్షేమం కోసం మరొక కొత్త పథకాన్ని న్యూఢిల్లీ వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని కమలాపూర్ మండల కేంద్రంలోని ఇఫ్కో ఈ బజార్లో లైవ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షించిన కమలాపూర్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పథకం ప్రవేశపెట్టిన పీఎం పేరుతోనే ప్రారంభించారు అందులో తన పేరు వచ్చేలా ఏ పథకాన్ని ప్రవేశ పెట్టలేదు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకి ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ పేర్లు పెట్టడం నిజంగా సిగ్గుచేటు ఇప్పటికే రైతుల కోసం భారత ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు రైతులకు ఇస్తున్నటువంటి అధిక మొత్తంలో ఎరువుల సబ్సిడీలు మరియు




ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాలు ఇప్పటికే ప్రజల మనసులు దోచుకున్నాయి తాజాగా ఈరోజు న్యూఢిల్లీ వేదికగా ప్రవేశపెట్టినటువంటి పీఎం దన్ ధాన్య కృషి యోజన పథకం మరియు పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ శుభారంభం వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పశుసంవర్ధక మత్స్య మరియు ఆహార ప్రాసెసింగ్ రంగానికి చెందిన 1100 కి పైగా ప్రాజెక్టులను భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభోత్సవం చేశారు అందులో భాగంగా ప్రధానమంత్రి దన్ ధాన్య కృషి యోజన పథకం రైతుల జీవితాలు మార్చడంలో దోహదం చేస్తుందన్నారు ఈ పథకం ద్వారా పంట దిగుబడి పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు మెరుగైన నీటిపారుదుల పద్ధతులను ఈ పథకం ప్రోత్సహిస్తుంది. ఇది మార్కెట్ యాక్సిస్ పెంచడం ద్వారా మరియు వైవిధ్యభరితమైన పంటల నమూనాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మెరుగైన మద్దతు ధరను ఇస్తుంది వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి మరియు పంట నష్టాలను తగ్గించడానికి స్థిరమైన ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టబడతాయి ఖచ్చితమైన వ్యవసాయ సాధనాలను స్వీకరించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించడంతోపాటు వారికి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో ఈ బజార్ సేల్స్ మేనేజర్ ఈసంపల్లి అరుణ్ మరియు రైతులు పాల్గొన్నారు

# రేపటి నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం

**-వేములవాడ రాజన్న దర్శనాల్లో తాత్కాలిక మార్పులు..**

**-అభివృద్ధి పనుల దృష్ట్యా భక్తులకు తాత్కాలిక ఏర్పాట్లు..**

**వేములవాడ, అక్టోబర్ ,11,తెలంగాణ పత్రిక.**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల కారణంగా భక్తుల దర్శనాల్లో, సేవల్లో తాత్కాలిక మార్పులు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.రేపటి నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో దర్శనం.ఈ అభివృద్ధి పనుల నేపథ్యంలో, భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. నేటి (11-10-2025) శనివారం నుండే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి దర్శనాలు ప్రారంభమయ్యాయి. నిత్య కైంకర్యాలు యథావిధిగా. రేపటి (12-10-2025) ఆదివారం నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని సాధారణ దర్శనాలను నిలిపివేయడం జరుగుతున్నప్పటికీ, ఆలయంలో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు మాత్రం యథావిధిగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయని ఈవో స్పష్టం చేశారు..ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయానికి భక్తులు, ప్రజలు సహకరించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం చేసుకోవాలని దేవస్థానం అధికారులు కోరారు.



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము
వేములవాడ - 505 302, రాజన్న సిరిసిల్ల జిల్లా - తెలంగాణ రాష్ట్రం.

ప్రెస్ నోట్

తేది: 11/10/2025.

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి పనులు చేపట్టుచున్నందున భక్తుల సౌకర్యార్థం, భక్తులు మొక్కు బడులు మరియు ఆర్జిత సేవలు తీర్చుకొనుటకు, అనగా కోడె మొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్య కల్యాణము, చండీ హోమం, మొదలగు మొక్కుబడులు తీర్చుకొనుటకు తేది: 11-10-2025 శనివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద అన్ని ఏర్పాట్లు చేయనైనది. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయములో నిత్య కైంకర్యములు (ఏకాంత సేవలు) యథావిధిగా జరుపబడును. కావున భక్తులు గమనించి సహకరించగలరని మనవి.

కార్యనిర్వహణాధికారి.

# యథా విధిగా ప్రజావాణి కార్యక్రమం

**సంగారెడ్డి అక్టోబర్ 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......**



వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలు, ఫిర్యాదులు సమర్పించుకునే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీన యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నేడు ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులు సంబంధిత అధికారులకు అందజేయడానికి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావచ్చని కలెక్టర్ సూచించారు.ు

# కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీరని అన్యాయం చేసింది



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 11**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ పెన్షనర్ల సంఘ భవనంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి నాయకులు మాట్లాడుతూ ఈనెల 14 న రాష్ట్ర బంద్ విజయవంతం చేద్దామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బీసీలను మోసం చేస్తుంది. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుంది.కామారెడ్డి డిక్లరేషన్ మోసపూరితమైనది.42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోలేకపోయింది. కాంగ్రెస్ నిజానికి బీసీలకు కేవలం 5 శాతం రిజర్వేషన్ మాత్రమే పెంచింది గత ప్రభుత్వంతో పోల్చితే 27 శాతం మాత్రమే ఉన్నది. ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం పోతే 32 శాతం మాత్రమే అంటే కేవలం ఇప్పుడు బీసీలకు పెంచింది 5 శాతం మాత్రమే అని అన్నారు. కోర్టులో పిటిషన్ వేసిన మాధవరెడ్డి మీ అనుచరుడు కాదా అని మేము ప్రశ్నిస్తున్నాం? విద్యా ఉద్యోగ రాజకీయాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుపడుతున్నది రెడ్డి సామాజిక వర్గం కాదా. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ బిల్లుపై స్టే వచ్చే విధంగా రెడ్డి సామాజిక వర్గం నాయకులు కేసులు వేశారు మీకు తెలియకుండానే జరుగుతుందా మీరు దానికి ఆర్థిక సహాయం చేసిన మాట నిజం కాదా,రిజర్వేషన్ల పెంపు అమలు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని విషయం మీకు తెలియదా అని ప్రశ్నిస్తున్నాము. పార్లమెంటులో చట్టంతో పాటు రాష్ట్రపతి ఆమోదించాలని విషయం మీకు తెలుసా,మీరు ఒక జీవో నమోదు చేసి బీసీలను మభ్యపెట్టి మోసం చేసిన మాట నిజం కాదా.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు ఒక్కసారైనా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారా. జనాభాలో 5 శాతం కూడా లేని మీకు దేశంలో ఈ డబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తుంటే ఏ ఒక్క బీసీ సంఘం గాని బీసీ నాయకులు గానీ వ్యతిరేకించారా? గవర్నర్ ఆమోదించడం లేదని నెపం వారిపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ లు, సీపతి రమేష్, చింతల గంగాధర్, మానాల కిషన్, బ్రహ్మండబేరి నరేష్, జీకూరి శ్రీహరి లు కో కన్వీనర్లు రాపర్తి రవి, గంగం జలజ, బాస నాగేందర్, పాలోజీ సత్యం, తిరుపురం సాయికృష్ణ, బండపెల్లి మల్లేశ్వరి, తిరుపురం రాము,గుంటి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ టైల్ పార్కులో అగ్ని ప్రమాదం



**(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 11**

తంగళ్ళపల్లి మండలం బద్దెన పల్లి టెక్స్ టైల్ పార్కులో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టెక్స్ టైల్ పార్కులోని కళ్యాడపు సుభాష్ కు సంబంధించిన టెక్స్ టైల్ పవర్లూమ్ పరిశ్రమలో కార్మికులు నడిపిస్తున్న పవర్ లూమ్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చేరలేగాయి. అక్కడే ఉన్న కార్మికులు గమనించి మంటలను ఫైర్ సేఫ్టీ తో మంటలను ఆర్పి వేయడంతో ప్రమాదం జరగకుండా నివారించారు. అగ్నిమాపక శాఖకు సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టారు.తంగళ్లపల్లి పోలీసులు సైతం టెక్స్ టైల్ పార్కు వద్దకు చేరుకొని ప్రమాద పరిస్థితిని పర్యవేక్షించారు.